


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 31 మే 2025 16 పేజీలు


### ప్రభుత్వ ఆసుపత్రిలో
## వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఆసుపత్రిలో ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయాలి
- ఆసుపత్రిలో సదెరం క్యాంపు రెగ్యులర్ గా నిర్వహించాలి
- సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝ (మిగతా 2లో)



### గల్ఫ్ కార్మికులకు అండగా
## రేవంత్ రెడ్డి సర్కార్

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గల్ఫ్ కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్ కు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు .ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బరాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ లో మరణించిన కార్మిక కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేసియా, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గల్ఫ్ అడ్వైజరీ (మిగతా 2లో)




### ఘనంగా మంత్రి
## శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు
- రక్త దానం,అన్న దానం, పండ్ల పంపిణీ, దేవాలయంలో, దర్గాలో,చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

రాష్ట్ర ఐటి,ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరి గాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలు కొనసాగాయి.శాతవాహన (మిగతా 2లో)





### పంచాదశ (15వ) వార్షికమహోత్సవ వేడుకలకు
## ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

2లో

**సూర్య కరీంనగర్**

- వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి
- పాల్గొననున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




### కొండగట్టు అంజన్న హుండీ
## ఆదాయం రూ. కోటి 95లక్షలు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం 24రోజులకు గాను హుండీ లెక్కింపు చేపట్టారు నగదు రూ. కోటి 95 వేలు 392 మిశ్రమ వెండి బంగారం తిరిగి బ్యాగు లో వేసి సీలు వేసి హుండీలో భద్రపరిచారు విదేశీ కరెన్సీ నోట్లు 44 భక్తులు సమర్పించుకున్నట్టు ఆలయ ఈవో టి శ్రీకాంత్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన (మిగతా 2లో)



# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు







(మొదటి పేజి తరువాయి)

యూనివర్సిటీ ముందు ఉదయం ఆరుగంటలకే వాకర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంన్నారు.అన్ని కార్యక్రమాలలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి అలయంలో దన్నాసింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్ చేశారు.ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖారా?న గడ్డ వృద్ధాశ్రమంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ అధ్వర్యలో పండ్ల పంపిణీ చేశారు, సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కరీముల్లాషా దర్గాలో ఏండి తాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు క సిఎస్ఐ చర్చిలో కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులంతా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫహాద్,తాళ్లపల్లి శ్రీకాంత్,గుర్రం వాసు ఆధ్వర్యంలో పది మంది యువకులు రక్తదానం చేశారు.నాఖా చౌరస్తాలో సయ్యద్ ఖమ్రొద్దిన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి,సమద్ నవాబ్,చర్ల పద్మ,కర్ర రాజశేఖర్, కాంరెడ్డి రాంరెడ్డి,స్వామిగౌడ్,కాశెట్టి శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో అన్ని డివిజన్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాదశ (15వ) వార్షికమహోత్సవ వేడుకలకు

# ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ (15వ) వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. తేదీ 17 /6 /2010న శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి, శ్రీ మహాలక్ష్మీ, నవగ్రహా సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా , శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దేవాలయంలో జరిగే ప్రతి వేడుకకు, కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికెక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహా దుర్గా అమ్మవారు, భోగభాగ్యాలు , సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే శ్రీ మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగుబంగారంగా నిలిచారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏం మహోత్సవం చేసిన కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు, వేలాది భవాని దీక్షాపరులకు శ్రీ మహాశక్తి దేవాలయం సెంటిమెంట్ గా మారింది. ప్రతి ఏటా దీక్షపరులతో, భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది. హైందవ పర్వదిన వేడుకలన్నీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి, శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది, దీపావళి, వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినాలన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమ కార్యక్రమాలు ను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పణ, వరలక్ష్మి వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**కార్యక్రమముల వివరములు:**

ఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మి గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం.

??ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యాహవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మి గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, జగద్గురువుల అనుగ్రహ భాషణం, అనంతరం అన్న ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.. కోటి 95లక్షలు

(మొదటి పేజి తరువాయి)

అర్చకులు రామకృష్ణ స్థానాచార్య కపిందర్ స్వామి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ సునీల్ కుమార్ హరి హరినాథ్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలి

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో 2డి -ఎకో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టామని, వీటిని మరింత విస్తృతంగా వినియోగించాలని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ లో అన్ని రకాల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, శాంపిల్స్ సేకరణ, రిపోర్ట్ వేగంగా అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యుల, టెక్నిషియన్స్ తాత్కాలిక ప్రాతిపదికన ఎక్కువ వేతనం అందించి నియమించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇతర ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న స్టాఫ్ అవసరం మేరకు డిప్యూటేషన్ చేయాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ సమీక్షించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిబంధనల ప్రకారం రెగ్యులర్ గా జరగాలని అన్నారు. సదెరం క్యాంపు పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు క్యాంపులు నిర్వసించి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు జారీ చేయాలని అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మోకాల ఆపరేషన్ విజయవంతంగా జరుగుతున్నాయని, అదే విధంగా సిరిసిల్ల ఆసుపత్రిలో కూడా ఇటువంటి ఆపరేషన్ జరగాలని అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి పరీక్షల నిర్వహణ చర్యలు తీసుకోవాలని అన్నారు. టి.బి వ్యాధి గ్రస్తులకు అవసరమైన చికిత్స పక్కాగా అందాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారాయణ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్

(మొదటి పేజి తరువాయి)

కమిటీ గురించి వివరిస్తూ వారు ఇచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశంలో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానని వారు చెప్పారు.గల్ఫ్‌లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్, టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్ సౌదీ నుండి తేలు నరేష్,భూమేష్,నాగేష్, శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా రాణి అహిల్య బాయి హొల్కర్ జయంతి ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కన్యక పరమేశ్వరి దేవాలయంలో రాణి అహల్య బాయి హొల్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి నాయకులు హారతి కార్యక్రమం నిర్వహించి పురోహితులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకమాత దేవి అహిల్యాబాయి హొల్కర్ 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా విదేశీ పాలకుల చేతిలో ధ్వంసం చేసిన 82 దేవాలయాలను పునర్మించారని అన్నారు. హొల్కర్ గొప్ప పరిపాలనదక్షురాలితో పాటు గొప్ప దైవ భక్తురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు చిదురాల రాణి, జిల్లా నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, ఎంసాని శశిధర్, బొరగాల సారయ్య, పోతుల సంజీవ్, వొడ్నాల విజయ్, కొలిపాక వెంకటేష్, పవన్ కుమార్, క్యాస వెంకటేష్, కాపర్తి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 31 మే 2025



# గురుకులాల్లో విద్యార్థుల శ్రమ దోపిడిని నివారించాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో పరిస్థితి రోజు రోజుకి అధ్వానంగా మారుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురుకులాల్లో స్వీపింగ్, శానిటేషన్ కోసం గత ప్రభుత్వం ఒక్కో పాఠశాలకి నలుగురు తాత్కాలిక ఉద్యోగులను కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తొలగించి టాయిలెట్ల ను,గదులను,పాఠశాల హాస్టల్ ఆవర ణలోని బయటి పనులను విద్యార్థుతో చేపిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని 240 గురుకుల విద్యా సంస్థలలో అసిస్టెంట్ కేర్ లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారని ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల పనులను చూసుకునేవారని,ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ,మెస్ పనులు చేయ వలసి వస్తుందని,శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయిం చడం నేరమని అన్నారు.గురుకుల విద్యా ర్థులపై ప్రభుత్వ ఉన్నతాధికారి అనడం చాలా బాధాకర మని తక్షణమే ఆ అధికారిని బాధ్యతల నుంచి తప్పిం చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థులచే పని చేయించటం ఆపివేయాలి రాష్ట్ర ప్రభు త్వన్నీ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా నాయ కులు మట్టే శ్రీనివాస్, ఎస్.కె అఫ్రోజ్, కాసర్ల శ్రీనివాస్,మాగంటి కిరణ్, ఎండి అర్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ వరలక్ష్మి**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో జూన్ 3 నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తహశీల్దార్ వరలక్ష్మి అన్నారు. ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహి స్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచిం చారు.జూన్ 3 నుంచి 16వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి 4:00 గంటల వరకు మండలంలోని ఆయా తేదీలవారీగా గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులకు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వచ్చి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తేవాలని సూచించారు.

## రైతుల వద్దకే శాస్త్రవేత్తలు..

**- ఆరు అంశాలపై అన్నదాతలకు అవగాహన**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఉద్యానవన అధికారులు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతు మంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రైతులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించారు. పంటలకు సరైన మోతాదులో యూరియా ఉపయోగించాలని, పచ్చిరొట్ట ఎరువుల వాడకం వర్మి కంపోస్ట్ పశువుల ఎరువు వాడటం అవసరమైన మోతాదులో రసాయనాల వాడకం సాగునీటి యాజమాన్యం కూరగాయల సాగు పర్యా వరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం వేప సంబంధిత పురుగుల మందులు వాడటం పంట మార్పిడి తో పాటు పలు రకాల అంశాలపై శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు పంట రకాల పైన పంటల చీడపీడల పైన రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. టి. అరుణ్ బాబు, డా. ఎ. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎం. డి. సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి హెచ్ లోకేష్, హైస్కూల్ హెడ్ మాస్టర్ జె. వి. నర్సింగరావు, తిరుపతి రెడ్డి, లీడ్ బ్యాంకు కౌన్సిలర్ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణాధికారి బి. ప్రవీణ్, కళాశాల విద్యార్థులు సాయి సంవర్ధ్, ప్రగ్య, ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్ డి. హరీష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హైకోర్టు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ

**సూర్య వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని హైకోర్టు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ శుక్రవారం దర్శించుకు న్నారు. దర్శనార్థం వేముల వాడకు విచ్చేసిన తెలం గాణ హైకోర్టు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అటు తదుపరి న్యాయమూర్తి, శ్రీ లక్ష్మీ గణపతి దర్శనం,స్వామివారి దర్శనం, అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా, ఆలయ అర్చకులు వేద పండితులు అలిశెట్టి లక్ష్మీ నారాయణకి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జస్టిస్‌కి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ఇల్లంతకుంట**



రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో యువజన కాంగ్రెస్ మానకొండూరు నియో జకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మండల కాంగ్రెస్ నాయకులతో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించి బాణసంచాలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆయన ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దేవుడిని ప్రార్థిస్తూ. కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదిగిన నేతగా అటు ప్రభుత్వంలో చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాల అమలులో శ్రీధర్ బాబు ది ముఖ్యపాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు కరివేద కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, మండల ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బదుగు లింగం, గొడుగు నర్సయ్య ముదిరాజ్, నవీన్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి,జుట్టు నగేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఒగ్గు మధు, గంగం అనిల్ కుమార్, యాస నిఖిల్, వొళ్ళల వెంకటేశం,ఆంజినేయులు, బాబు, పర్శరాములు, రాజు, సోషల్ మీడియా కన్వీనర్ సాయి వర్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినవేడుకలను గ్రామ మాజీ సర్పంచ్ భీమరాజ్ కళ్యాణి– కనకరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అలాగే పండ్ల పంపిణీ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కనక రాజు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామిని వేడుకోవడం జరి గింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు చింతం ముత్తయ్య, ముదిగంపల్లి రాములు,దుమ్మ శంకర్,దుమ్మ నరసయ్య తిప్పని గంగయ్య తిప్పని శంకర్,గుండోజి శ్రీనివాస్, తిప్పని నర్సయ్య,మొంగని వెంకటరాజం,భీమరాజు భూమయ్య, దుమ్మ జనార్ధన్, బెంద్రపు అంజిరెడ్డి, మనోదు శ్రీనివాస్,దుమ్మ బాబు రామిడి, నరేష్ మెరుగు అరుణ్,దుమ్మ అనిల్,పత్తిపాక నరసయ్య, బొడ్డు భూమయ్య, చింతం శ్రీనివాస్, కోరుట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో శిక్షణ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

**సూర్య ఇల్లంతకుంట**




మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు మండలకేంద్రానికి చెందిన ఫ్రెష్ చికెన్ సెంటర్ నిర్వాహకులు చేరాల వంశీ ఆధ్వర్యంలో టీ షర్ట్స్,దుస్తులను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మేకల పావని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు వేసవి శిక్షణ ఎంతో ఉపయోగపడుతాయని, క్రీడల వల్ల భవితకు నిచ్చెనలాంటిదన్నారు. వేసవి నిర్వాహకులు, క్రీడాకారులు వంశీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, సాన బాబు,ఈతరం యువజన సంఘం అధ్యక్షులు గోవికారి నరేష్, సంఘ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచే యాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ అన్నారు.శుక్రవారం సముద్ర లింగా పూర్ గ్రామ బీజేపీ నాయకులు కోడె రమేష్‌ను శాలువాలతో ఆత్మీయ సన్మా నం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని కష్టపడే ప్రతి కార్య కర్తకు గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి నా పదవే నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలోఎల్లెందర్ సంతోష్ విశ్వకర్మ, బొంత దేవ రెడ్డి, దొమ్మట శేఖర్, జజ్జరి విక్రాంత్, దుంపటి వెంకటేష్, జజ్జరి నరేష్, జజ్జరి మధు, డాక్టర్ సత్యనారాయణ,దేవేందర్ యాదవ్,శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.

## హరిత సేనలో భాగంగా మొక్కలు నాటిన కట్ట నర్సింగం నీల ధంపతులు

**సూర్య బోయినపల్లి**



సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో పాల్గొని బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో కట్ట నర్సింగం నీల ధంపతులు.పెళ్లి రోజు పురస్కరించుకొని ఇంటి ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

జగిత్యాల
శనివారం 31 మే 2025 4


# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ & బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావు వివిధ జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యేష్ఠమాసం దైవ ప్రీతికరం

**సూర్య కోరుట్ల రూరల్**

తెలుగువారు చంద్రమానం అనుసరిస్తారు కాబట్టి కొత్త ఏడాది చైత్రంతో ప్రారంభమై పాల్గుణంతో ముగుస్తుంది. తెలుగు నెలల్లో మూడోది జ్యేష్ఠం. చైత్ర, వైశాఖం తర్వాత వచ్చే జ్యేష్ఠ మాస పుణ్య కాలంలో చేసే పూజలు, జపాలు, పారాయణాదులకు విశేష ఫలముంటుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. జ్యేష్ఠంలో విష్ణుసహస్రనామ పారాయణం అనంత ఫలాన్నిస్తుంది. జ్యేష్ఠశుద్ధ దశమిని దశపాపహర దశమి అంటారు. అంటే పది రకాలను పాపాలను పోగొట్టే దశమి అని అర్థం. నల్ల నువ్వులు, నెయ్యి, పేలపిండి, బెల్లం నదిలో వేయాలి. అలాగే చేపలు, కప్పలు, తాబేలు లాంటి జలచరాల రజత ప్రతిమలను నీటిలో వదలడం విశేష పుణ్యదాయకం. ఈ రోజున ఇష్ట దైవాన్ని పూజించే, ఆలయాల సందర్శిస్తే శుభం జరుగుతుంది. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశినే నిర్జల ఏకాదశి అనే పేరుతోనూ పిలుస్తారు. ఏకాదశి వ్రతాన్ని ఆచరించి పెసరపప్పు, పాయసం, పానకం, నెయ్యి, గొడుగు దానం చేయాలని శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. నిర్జల ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే 12 ఏకాదశులను ఆచరించిన ఫలితం దక్కుతుంది. జ్యేష్ఠ శుద్ధ ద్వాదశిని దశహరా అంటారు. ఇది దుర్దశలను పోగొట్టగలిగే శక్తి కలిగిన తిథి. ఈ రోజు నది స్నానాలు చేయాలి. అలాంటి అవకాశంలేనప్పుడు ఇంట్లో స్నానమాచరించే సమయంలో గంగా దేవిని స్మరించడం ఉత్తమం. జ్యేష్ఠ పూర్ణిమను మహాజ్యేష్ఠి అంటారు. ఈ రోజున తిలలు దానం చేసిన వారికి అశ్వమేధయాగం చేసిన ఫలితం లభిస్తుంది. జ్యేష్ఠ నక్షత్రంతో కూడిన జ్యేష్ఠ మాసంలో గొడుగు, చెప్పులు దానం చేసిన వారికి ఉత్తమగతులతో పాటు ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని విష్ణు పురాణం తెలిపింది. వామన ప్రీతికి విసనకర్ర, జల కలశం, మంచి గంధం దానం చేయాలి. ఈ పౌర్ణమినే ఏరువాక పున్నమి పేరుతో జరుపుకుంటారు. ఇది రైతుల పండుగ.. ఎద్దులను అలంకరించి పొంగలి పెట్టి, ఊరేగింపుగా పొలాల వద్దకు తీసుకెళ్లి దుక్కి దున్నిస్తారు. జ్యేష్ఠ పౌర్ణమి తర్వాత పదమూడో రోజున మహిళలు వటసావిత్రి వ్రతం చేసుకుంటారు. భర్తలు పది కాలాల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుష్మంతులు కావాలని మనసార కోరుకుంటూ ఈ పూజ చేస్తారు. జ్యేష్ఠ బహుళ ఏకాదశిని అపర ఏకాదశి, సిద్ధ ఏకాదశి అని కూడా అంటారు. ఈ రోజున ఏకాదశి వ్రతం ఆచరించడం వల్ల అనుకున్న పనులు నెరవేరుతాయి. జ్యేష్ఠ బహుళ చతుర్దశి మాస శివరాత్రి ప్రదోష కాలంలో శివునికి అభిషేకం, బిల్వదళాలతో పూజిస్తే అకాల మృత్యుహరణం, యశస్సు కీర్తి, ఆరోగ్యం లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

## స్కాలర్ షిప్ ధరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



2024-25 విద్యా సంవత్సరానికి గాను జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఓసి విద్యార్థులు కాలేజీలలో ఆన్ లైన్ స్కాలర్ షిప్ ధరఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీ జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్లు ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకోని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కళాశాల స్థాయిలో పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా జిల్లా అధికారికి పంపగలరని సూచించారు. స్కాలర్ షిప్ ధరఖాస్తుల గడువు తేదీ పొడిగించినందున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన సిరిపురం శ్రీహరి,మాజీ సర్పంచ్ దీకొండ రాజనర్సు ల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరివెంట మాజీ సర్పంచ్ గంగా రెడ్డి,నాయకులు వెంకటేశ్వర రావు, ఎంబారి వెంకటేష్, వినయ్, భూమన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ లక్ష్యం

**- వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుంది అందులో భాగంగా కొడిమ్యాల మండలానికి 444 ఇండ్లను గౌరవ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే చిత్రపటానికి స్థానిక అంగడి బజార్ చౌరస్తాలో పాలాభిషేకం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి,పిడుగు ప్రభాకర్ రెడ్డి,కొండూరి రాజేష్, చంద్రమోహన్ రెడ్డి, ముమ్మడి స్వామీ,మ్యాకల మల్లేశం, కంచర్ల రవి,బండి లక్ష్మి రాజం, జితేందర్ రెడ్డి,గంగయ్య,హుస్సేన్, ప్రశాంత్, రాజమల్లు, చొక్కాల నాగార్జున,లింగాల అజయ్, కోలాపురం రమేష్,రాఘవ రెడ్డి, సాయి, మంద శ్రీను, రంజిత్, సన్నీ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేకాధికారి రాజ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేకాధికారి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ ఎంపిడివో కార్యాలయంలో వర్షాకాలంలో సంక్రమించే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఫీవర్ సర్వే చేపట్టాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పటిష్టంగా అమలు చేయాలన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సర్పంచ్‌లు, మార్కెట్ డైరెక్టర్స్, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, మండల యూత్ కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్సి సెల్ నాయకులు, సోషల్ మీడియా, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక**

**సూర్య-కథలాపూర్**



గ్రామంలోని ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక అన్నారు.మండలంలోని తక్కల్ల పల్లి గ్రామంలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతు సంబంధించిన ఐడిని పొందాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు, రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలకు ఏ రకమైన సంబంధం లేదని అన్నారు. దీని కోసం రైతు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకు ఉన్న సెల్ ఫోన్‌ను సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్,ఎస్సై సుధీర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలోని నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించారు. అలాగే విత్తన విక్రయ, నిల్వల రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,చట్ట వ్యతిరేక నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కళ నెరవేరుతుంది

**- ఎమ్మెల్యే విజయ రమణ రావు**

**సూర్య ఎలిగేడు**

ప్రజా పాలనలో పేదల సొంత ఇంటి కళ నెరవేరాబోతుందని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని లాలపల్లి, ఎలిగేడు,ర్యాకల్ దేవుపల్లి, రాములపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి పనులకు భూమి, చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుల పోసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని నిరు పేదల సొంతింటి కల సహకారం అవ్వబోతుందన్నారు.గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో పేదలను మోసం చేసి ప్రజా ధనాన్ని దోచుకున్నా పాపిష్టి పార్టీ బి ఆర్ ఎస్ అన్నారు. ఎలిగేడు నుండి లాలపల్లి వరకు రూ. 3 కోట్లు, లాలపల్లి నుండి చీమల పేట వరకు



బీటీ రోడ్డు పూర్తి చేసుకొని రవాణా సౌలభ్యం కొరకు ఉపయోగపడుతుందన్నారు.ఎలిగేడు మండల కేంద్రంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల కోసం రూ. 1కోటి నిధులు వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు.ఎలిగేడు బైపాస్ నుండి సుల్తాన్ పూర్ వరకు రోడ్డు నిర్మాణానికి టెంటర్ వేశారని పనులు సాగుతున్నాయన్నారు. ఎలిగేడులో అతి త్వరలో పోలీస్ స్టేషన్‌ను ప్రారంభం అవుతుందన్నారు. నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేసుకోవాలని కోరారు. మండలంలో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసిందని, ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాత సిఎం రేవంత్ రెడ్డి కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్నా, ఎంపీడీఓ భాస్కర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు దుగ్యాలా సంతోష్ రావు,కోరుకంటి వెంకటశ్వర్ రావు, బూర్ల సత్యం, తాటిపల్లి రమేష్ బాబు,అమ్ముల రమేష్, మనోహర్ రావు, సింగిరెడ్డి రాంచంద్రం రెడ్డి, పొట్యాల రమేష్, పీటర్, అంజయ్య, వెంకట్ రెడ్డి, బాలసాని పర్శరాం గౌడ్,మాజీ సర్పంచ్,ఎంపీటీసీలు కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

**- ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం)లో శుక్రవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పిటిఎం) ఈర్ల సమ్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులను కోరారు. తల్లిదండ్రులు ప్రైవేటు విద్యపట్ల మోజు విడనాడాలని, ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల పిల్లలే టాపర్లుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. కొందరు తల్లిదండ్రులు తాము కష్టపడి సంపాదించిన డబ్బును ఫీజుల పేరిట ప్రైవేట్ పాఠశాలల



యాజమాన్యానికి ధారాదత్తం చేస్తున్నారని, ప్రతి పైసా ఎంతో విలువైందని, డబ్బులు ఊరికే రావని ఆయన అన్నారు. ఫీజుల రూపంలో చెల్లించే వేలాది రూపాయల డబ్బును పిల్లల పేరు మీద బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసుకోవాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులకు కోరారు. చదువులో, సౌకర్యాల్లో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు చాలా మెరుగ్గా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు అన్ని అంశాల్లో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారని, పాఠశాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా “బెస్ట్ స్కూల్ అవార్డు”, జిల్లా విద్యాశాఖాధికారి చేతులమీదుగా “చాంపియన్ స్కూల్ అవార్డు” అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి ఐదవ తరగతి వరకు పిల్లలకు హిందీ భాషను నేర్పిస్తామని, కంప్యూటర్ ఆధారిత విద్య ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధనను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెచ్.ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, పలువురు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌ను కలిసిన నాయకులు

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో ధీరజ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైరి రవి, ఢిల్లీ శంకర్, దొడ్డ శంకర్, వెంకట్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రాజీ రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలి

**సూర్య ఎలిగేడు**



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని తహసీల్దార్ యాకన్నా అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనాపై అరా తీశారు. ఈ సమావేశంలో ఎంఈవో నరేంద్ర చారి,ఎస్సి వెల్ఫేర్ అధికారి అంజయ్య, గిర్ద వర్ చంద్ర శేఖర్, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్, ఎఎస్ఐ చంద్రమౌళి,అంగన్వాడీ టీచర్లు, వివోఎ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీని ప్రారంభించిన ఓదెల ఎంఈఓ రమేష్, ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలకు ఈ రోజు ఓదెల మానవ వనరుల కేంద్రం నుండి ప్రారంభించినట్లు ఎం.ఈ.ఓ రమేష్ తెలిపారు. ఇప్పటికే నోటు బుక్స్ సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు.

## ప్రకృతి సేద్యంపై ఆసక్తి ఉన్న రైతుల వివరాలు తెలియజేయాలి

**సూర్య ఎలిగేడు**

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులు తమ పేర్లను రైతు వేదికలో నమోదు చేసుకోవాలని ఎలిగేడు మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమాపతి శుక్రవారం తెలిపారు. జాతీయ సహజ వ్యవసాయం మిషన్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) లో భాగంగా ఎలిగేడు రెవెన్యూ పరిధిలోని లాలాపల్లి, నారాయణ పల్లి, ఎలిగేడు, లలితపల్లి గ్రామాలలో ప్రకృతి సేద్యంపై ఆసక్తి ఉన్న రైతులు తమ భూమి నుండి మట్టి శాంపిల్ తీసుకురావాలని, అలాగే రైతు వేదికలో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మంచిర్యాల జిల్లాలో జరిగే ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వెళుతున్న ఎమ్మెల్సీ కవితకు పెద్దపెల్లిలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు స్థానిక నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి పూలమాలవేసారు. బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బితం మాజీ సర్పంచ్ చంద శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, చుంచు రాములు, రాజ్ కుమార్, రమేష్, మారుతి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాల్లో ‘ఉపాధి’ గ్రామసభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పెద్దంపేట, ముస్త్యాల, జల్లారం, సుందిళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో సోషల్ ఆడిట్ గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. గ్రామ సభలలో ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, ఏపీఓ మౌనిక, టీఏలు లింగాల సుప్రియ, మల్క అఖిల, పంచాయతీ కార్యదర్శులు శ్యామ్ ప్రసాద్, రమేష్ ఆసియా, నజుమ, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి పట్టణంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రానికి ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులు రాబట్టడంలో మంత్రిగా శ్రీధర్ బాబు సక్సెస్ అయ్యారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, పాగాల శ్రీకాంత్, అమ్రేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ముత్యాల నరేష్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, మసూద్, నదీమ్, జయ ప్రకాష్, గుర్రాల రాజు, దేవనంది దేవరాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్,రామగిరి మండలాల్లో
# అట్టహాసంగా 'శ్రీధర్ బాబు' జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్,రామగిరి మండలాలో అట్టహాసంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. సింగరేణి ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ పుట్టినరోజు వేడుకలను ఘన ంగా జరిపారు. ఈ పుట్టినరోజు సంబరాల వేడుకలలో నాయకులు మాడుగుల ప్రభాకర్ రెడ్డి, రామచంద్రరావు, తోకల ప్రవీణ్ రెడ్డి, గంధం శ్రీనివాస్, జంజర్ల తిరుపతి, షైక్ జిలాని లతో పాటు గని కార్మిక నాయకులు శ్రీనివాస రెడ్డి, డిటి రావు మల్లేష్ పాల్గొన్నారు. కలవచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 56వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలవ చర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి గంట వెంకట రమణారెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీ టీసీ కొట్టె సందీప్, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు వీరబోయిన రాజమౌళి గౌడ్, ఆసం రాజు, రేండ్ల కృష్ణమూర్తి, అనవేన మొగిలి, వేముల శ్రీనివాస్, రొడ్డ సంపత్, కన్నూరి సంపత్, రేండ్ల వెంకటస్వామి, బూస నందయ్య, కొలిపాక మల్లయ్య, గొట్టెముక్కుల మల్లేష్, జంగిలి సదానందం, కొలిపాక ప్రశాంత్, మెండే రాజశేఖర్, సూరం లక్ష్మణ్, ఆర్ల శ్రావణ్, కొట్టె నాగరాజు, తదితరులున్నారు. రామగిరి మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం సాయిబాబా ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా కాంగ్రె స్ ఉపాధ్యక్షులు తోట చంద్రన్న, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రొడ్డ బాపు,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్త్యాల శ్రీనివాస్ , టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్ , దాసరి శివ ,మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొముర య్య గౌడ్, నీరజ , మాజీ జడ్పీటీసిలు గంట వెంకట రమణారెడ్డి, ఎల్లె శశిరేఖ రాంమూర్తి ,మేడం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, తీగల సమ్మయ్య, కొట్టె సందీప్, మాజీ సర్పంచ్లు బి.వి స్వామి గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, బుద్దార్తి బుచ్చయ్య , దేవుని రజిత శ్రీనివాస్, ఎరుకల బాబురావు బీసీ సెల్ ప్రెసిడెంట్ బండారి సదానందం ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కండె పోషం ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, బంకు మల్లేష్,రమేష్ కన్న, నరేష్ యాదవ్,ఉడుత శంకర్,ప్రవీణ్, చందు,నవీన్,వెంకటేష్, రామనారాయణ, గాజుల శ్రీనివాస్,కల్వల శంకర్, కావేటి పాండు, లొంక కేసారం గ్రామ అధ్యక్షులు వీరాగోని శ్రీనివాస్ గౌడ్,అజయ్, మహిళా నాయకురాలు రాధ రెడ్డి, మల్లీశ్వరి, రాళ్ళ బండి ఉమా,సరిత , స్వరూప,జాగరీ రజిత, శ్రీమతి రెడ్డి,మున్ని, మొగిలి రేణుకా తదితరులు పాల్గొన్నారు. పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రజానాయకుడు తెలంగాణ ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 108 రకాల మొక్కలను ఆలయ పరిధిలో నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ సయీద్ అన్వర్ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను యాదవ సంఘం అధ్యక్షుడు బూస తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కమాన్ పూర్ మండలం లో దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా కమాన్ పూర్,జూలపల్లి గ్రామ పంచాయతీలలో కమాన్ పూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగి ంది.బండి లక్ష్మి, కాటారపు శంకరమ్మ,, కొజుల రాజు, తుంగపిండి లహరిక, విష్ణు కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు రామగుండం-3 జిఎం కార్యాలయ ఆవరణలో ( ఐ ఎన్ టి యు సి) బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్, జిఎం కమిటీ మెంబర్ టీ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్స్, జ్యోతి, లావణ్య,వేద,మమత, పోచయ్య,వివిధ యూని యన్ నాయకులు పాల్గొన్నారు. ఓసీపీ-2 మహిషాసుర మర్దిని దేవాలయంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం (140/2018) ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆర్జీ-3 ఐ.ఎన్. టీ.యూ.సీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఎక్కడికి బదిలీ చేసిన...అక్కడ మంచి పేరు తెచ్చుకోవాలి

**-దూప్ సింగ్ సేవలు గణనీయం**
**-ఆర్జీ-3, ఏపీప జీఎం కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విధి నిర్వహణలో ఎక్కడి కి బదిలీ చేసిన... అక్కడ మంచి పేరు తెచ్చుకోవాలని ఆర్జీ-3, ఏపీపీ జీఎం కొలి పాక నాగేశ్వర్ రావు అన్నా రు. సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో రామగుం డం-3 ఏరియా లోని 132 కె.వి సబ్ స్టేషన్ లో డీజీఎం గా విధులు నిర్వహిస్తున్న దూప్ సింగ్ మందమర్రి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారు లు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం-3 ఏరియా లోని 132 కెవి సబ్ స్టేషన్ లో డిజిఎం గా పని చేస్తూ బదిలీ మందమర్రి వెళ్తున్న దూప్ సింగ్ రామగుండం-3, అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకి తభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని అన్నారు. ముందు ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫైనాన్స్ ఎజిఎం పోకూరి శ్రీనివాసులు, ఎస్వోటు జీఎంలు యం. రామ్మోహన్, బి.వి. సత్య నారాయణ, అధికారులు రాజారెడ్డి, కనవేన ఐలయ్య, రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, పి.డి.సుధాకర్, ఈమని నాగేశ్వర రావు, సుధాకర్, సునీల్ ప్రసాద్, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు కృషితో ఈ ప్రాంత అభివృద్ధి

**- ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు**
**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషితోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం సారయ్య గౌడ్ ఆధ్వర్య ంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మంత్రి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు పొంది రాష్ట్ర, ఈ ప్రాంత ప్రజలకు ఆయన సేవలందేలా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, జిల్లా నాయకులు ఎండి మునీర్, మండల యూత్ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్, అల్లం దేవేందర్, మొగిలి సదానందం, జిన్న రామచంద్రారెడ్డి,ఎనగంటి రవి, గోలి సుధాకర్, దాగేటి రామచంద్రం, తాండ్ర సురేష్, రాసవేన క్రాంతి, కనవేన రాజయ్య, మధుకర్, సురేష్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

**సూర్య కోరుట్ల టౌన్**



జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయంలో భాగం గా జనసేన పార్టీ క్రియాశీల నాయకులు,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు బొంగు నూరి మహేందర్ రెడ్డి,జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ కే సాగర్,ఎడమ రాజేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కిట్ల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోరుట్ల నియోజక వర్గం సీనియర్ నాయకులు గంగం అజయ్ కుమార్ కి జిల్లాలో జనసేన పార్టీ కిట్ల పంపిణీ కార్యక్రమం బాధ్యతలను అప్పజెప్పారు.జనసేన కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మరి యు జనసేన పార్టీ సభ్యత్వంను అతి త్వరలో ప్రారంభించనున్నట్లు అజయ్ కుమార్ తెలిపారు.జనసేన పార్టీ సభ్యత్వం ఎక్కువ సంఖ్యలో తీసుకోవాలని తద్వారా సభ్యత్వంతో పాటు భీమా కూడా కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారావు రాజశేఖర్,కమటం భరత్,ఎర్ర రాజ్ కుమార్,విశాల్,జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండలం లో జీలుగా విత్తనాల కొరత లేదు

**సూర్య కోరుట్ల రూరల్**




మండలానికి తేదీ 28.05.2025 రోజు సాయంత్రం 666 బస్తాల రా యితీ జీలుగా విత్తనాలు ప్రభు త్వం సరఫరా చేసింది, ఈ నెల 29 న ఉదయం నుండి ఆన్లైన్ పద్ధతి ద్వారా 251 బస్తాలు రైతులకు వ్యవసాయ శాఖ వారు అందించడం చేశారు. ఇంకా 415 బస్తాలు కోరుట్ల మండల రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గారు తెలిపారు, అవసరం ఉన్న రైతులు పట్టాదారు పసుపుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ కార్యాల యం వద్ద సంప్రదించ వలసిందిగా వ్యవసాయ అధికారి కోరారు.ఈ రోజు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగమణి పచ్చిరొట్ట విత్తనాల సరఫరా కేంద్రాలను సందర్శించి అమ్మకాలను పరిశీలించారు.

## వద్దే లింగాపూర్,రాయికల్ ను ఐటిడిఏ పరిధిలోకి తేవాలి

**- రాష్ట్ర తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ,మండల వ్యాప్తం గా ఆదివాసీ జీవన విధానంను తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ముందుగానే హామీ ఇచ్చిన విధంగా ఆదివాసీల పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.విద్యా,వైద్య సౌకర్యాలను ప్రభుత్వం సంపూర్ణ వంతంగా అందించడం లేదని,ఆదివాసీ గిరిజన శాఖలో అధికారులు సమస్యల పట్ల స్పందించడం లేదని ఆయన అన్నారు.ఆదివాసీల లకు పెద్ద పీట వేస్తా అని హామీ ఇచ్చిన ప్రభుత్వం, తక్షణమే వాటిని నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాయికల్ మండలం వద్దే లింగాపూర్ గ్రామానికి అనుసంధానంగా ఉన్న అనేక ఆదివాసి గిరిజన గూడెం లను గ్రామాలను,రాయికల్ పట్టణ మండల వ్యాప్త ప్రజల విస్తీర్ణాన్ని ఆదివాసి గిరిజన శాఖ ఉట్నూరు ఐటి డి ఎ పరిధిలోకి చేర్చాలని,అనేక తరాలుగా అభివృద్ధికి నోచుకోని ఎస్టీలకు దీనివలన అనేక ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు ఆత్రం రవీందర్,పరాచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాల లోని ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**సూర్య,రాయికల్**



వరి కొనుగోలు కేంద్రాల్లోని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబం ధిత అధికారులకు సూచించారు. మండ లంలోని మైతాపూర్ వరి కొనుగోలు కేంద్రా న్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని వరి ధాన్యాన్ని పరిశీలించి, తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం చేసి, తరలించాలని ఆమె అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలోని శివమణి రైస్ మిల్ ని సందర్శించి,సెంటర్ నుండి వచ్చిన లారీలను త్వరితగతిన అన్లోడ్ చేసి,తిరిగి సెంటర్లకు పంపమని ఆదేశించారు.వీరి వెంట తహసీల్దార్ గణేష్,సెంటర్ నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

### ప్రజాసమస్యలపై

# సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్**




రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో సిపిఐ స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై ప్రజలపక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి సీపీఐ శ్రేణులకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సీపీఐ నూతన జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 16 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై పరిపాలకుల అజమాయిషీ లేకుండా పోయిందన్నారు. కొంత మంది మంత్రులు,ఎమ్మెల్యేలపై ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. స్నేహపూర్వకంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అనేక మార్లు సూచనలు సైతం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రజలు బిఆర్ఎస్ వైపు చూసే పరిస్థితి ఉందని, ప్రత్యామ్నాయంగా బీజేపీ కూడా ప్రయత్నాలు చేస్తుందన్నారు. కమ్యూనిస్టులు రాజకీయ ప్రత్యామ్నాయం వైపు ఆలోచించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని,వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా సంక్షేమ పథకాలు,పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి కార్యక్రమాలు చేసే విధంగా సలహాలు,సూచనలు ఇస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సమగ్రమైన అభివృద్ధి కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కరెంటు కోతలు లేకపోగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత కరెంటు అని చెబుతూనే కోతలు మొదలయ్యాయని, విద్యుత్ శాఖపై కనీస నియంత్రణ కొరవడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారీ తనం లేదని, అవినీతి, అక్రమాలు పెరిగిపోయిందన్నారు. సీపీఐ 23వ జిల్లా మహాసభలు రెండు రోజుల క్రితం విజయవంతంగా ముగిశాయని,మహాసభలో ప్రజాస్వామ్య బద్ధంగా నూతన జిల్లా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతన జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు.

**- జిల్లాలో సిపిఐని బలోపేతం చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ పార్టీని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో పార్టీ నిర్మాణాన్ని మరింత పెంచడం కోసం గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూనే జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యుల పార్టీ కార్యకర్తలు అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని తెలిపారు. జిల్లాలో కొంతమంది అధికారులు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై ప్రభుత్వ నియంత్రణలేకుండా పోయిందని అలాంటి అధికారులపై చర్యలు తీసుకునేందుకు, ప్రజల పక్షాన నిలుస్తూ పోరాటాలు నిర్వహిస్తామని, జర్నలిస్టుల సమస్యలపై కూడా తమ పార్టీ ఉద్యమిస్తుందని శ్రీనివాస్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి,అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బ్రాహ్మండ్లపెల్లి యుగంధర్,మచ్చ రమేష్, బోనగిరి మహేందర్, బీర్ల పద్మ, కొట్టె అంజలి,నాయకులు చెంచలమురళి, మామిడిపెల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి


**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మంథని ముద్దుబిడ్డ ఐటీ, శాసన సభ వ్యవహారాలు, భారీ పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాత్ర విశిష్టమైనదని, యువతకు ఆదర్శనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ , వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకొని ఎంతో మందికి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ వారి తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో ఎన్నో సంచలనాలు సృష్టిస్తూ, రాణిస్తూ & అభివృద్ధి పదాన పయనింపచేస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు కొనియాడారు. రాష్ట్ర రాజకీయాలకు ఒక ఐకాన్ శ్రీధర్ బాబు అని అన్నారు. వారి జన్మదినోత్సవం సందర్భంగా శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా శుభ పరిణామం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా జీవించాలని పిలుపునిచ్చారు. విజేతలకు జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక వేడుకలలో గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీ గుంటపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి, ప్రతినిధులు రమేష్, ముస్తఫా, నరేష్, బాబు శంకర్, మధుకర్, గంగరాజు, శివప్రసాద్, లక్ష్మణరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి, రాష్ట్రమంత్రిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే కార్యక్రమంలో ముందుండి సిఎం రేవంత్ రెడ్డి, ఏఐసిసి పెద్దలకు నచ్చిన నాయకులుగా ఉన్న శ్రీధర్ బాబు రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని వారన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, గ్రామ అధ్యక్షులు ఎల్లపల్లి లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, నాయకులు ఆలె మధుసూదన్, ఐలవేణి సదయ్య, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, బొంగోని రాజయ్య, బోదాసు కొమురయ్య, తాండ్ర లక్ష్మణ్, సోహెల్, నారాయణ దాసు, కార్తీక్, గూడెపు సమ్మయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గాంధీ చౌక్‌లో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం జమ్మికుంట శివాలయంలో అన్న దాన కార్యక్రమం జరిపారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని ఆయన ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగురి సదానందం పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

To,
All Concerned !
We the undersigned changed our names as:
1. Jaishetty Kashiram Prasad (New name),
Previously called as Jaishetty Kasiram Prasad
2. Aruna Jaishetty (New name),Previously called as Arun Jaishetty Both R/o. H.No. 3-3/2, Velgatoor Village & Mandal of Jagitial Dist. 505526.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి శివారులోని మంతని పల్లి కెనాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన గాజరాజు అంజి (21) తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం... కెనాల్ రిచ్ జరిగిన ఈ సంఘటనలో యువకుడు అంజికి తీవ్ర గాయాలు కావడంతో 108లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**- సింగాపూర్‌లో ఇద్దరికి గాయాలు**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో శుక్రవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధికి సన్మానం

**సూర్య కరీంనగర్**



నూతనంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం అయిన గండికోట సురేష్‌ని తెలంగాణ వ్యవసా యం, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు భవాని రెడ్డి ఘనంగా సన్మానించినారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ సురేష్ యొక్క సేవలు గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ స్థానాన్ని ఇచ్చింది ఈ అవకాశాన్ని అద్భుతంగా ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని అభినందించారు. ప్రస్తుతం రాజకీయాల్లోకి రావాల నుకుంటున్న యువతకు ఒక స్ఫూర్తిగా నిలవాలని జిల్లా స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**




నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తోక పేర్లతో విద్యాసంస్థలు ఇష్టారాజ్యాంగ పుట్టుకు వస్తున్నాయి అని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రాజు, మహేష్, శరత్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

## - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

పేదవారి సొంత ఇంటి కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని 33 గ్రామాలకు చెందిన 721 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతితో కలిసి మంజూరి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 99 శాతం మందికి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.రూ. 43 కోట్లతో నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేస్తామ సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్క గంగాధర మండలంలోనే 721 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం



హయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేశారు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తావ న్నారు. సంక్షేమ పథకాలు అందిం చడంలో అవినీతికి తావు లేదన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.జ్యోతి పథకంతో 200 మీట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం 44 కిలోల వరకు తూకం వేసి రైతులను నిండా ముంచింద అధికా రంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు.కాంగ్రెస్ అధికారంలో కి వచ్చిన తరువాత 5744 మం ది రైతులకు రూ. 48 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రుణమాఫీ కాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారు.20 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి రూ.43 కోట్లతో పూర్తి చేయబోతున్నాము. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించి వదిలేసిన ఓటీల నిర్మాణాల పనులను పూర్తి చేయిస్తున్నామన్నారు.కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది.అతి త్వరలోనే గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తావ న్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు తీర్మాలరావు అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, 2000 రూపాయల జరిమాన

## - నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**సూర్య జగిత్యాల: 02**

మహిళను హత్య చేసిన కేసులో నిందితుడైన వంశీ అనే వ్యక్తికి జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ రత్న పద్మావతి జీవిత ఖైదుతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తుతెలియని మహిళా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలం లో దొరికిన ఆధారాలు ఒక పర్సు అందులో గల పాన్ బ్రోకెర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభించగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న 29 సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది. తన యొక్క భర్త పద్మాలుగు, క్రితం తనని విడిచి వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఒంటరిగా ఉంటు న్న స్వప్న 2018 అక్టోబర్ 19 తేదీ రాత్రి సమ యం లో మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్ష్మీపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి అయిన నక్క వంశీ పెళ్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడు అని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది. ఆమె ఇంటి ను%శీ%డి వెళ్ళేటపుడు నీలి, గోధుమ రంగు టాపు నీలి రంగు ప్యాంటు, నీలి రంగు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది. ఆమె లక్ష్మీ పూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయలతో వెళ్లిపోయినదని కాలనీ వాళ్లు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని(24) లక్ష్మీపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి రత్న పద్మావతి నిందితుడు నక్క వంశీ కి జీవిత ఖైదీతో పాటు 2000 రూపా యల జరిమాన విధిస్తూ తీర్పు నిచ్చారు.ఇట్టి కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ఇట్టి శిక్ష లు పడటానిక కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్, పోలీస్ శాఖ తరపున నేరపరి శోధన అధికారులైన ధర్మపురి సి.ఐ లు లక్ష్మీ బాబు,కోర్టు లైజ నింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి. శ్రీకాంత్, %వీ%.కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించు కొలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహాంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యము

# వేగవంతంగా కొనుగోలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య బీర్పూర్**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యము వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల కేంద్రంలో, చర్లపల్లి, కందెన కుంట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పెండింగ్ ఉండకుండా ధాన్యం కొనుగోలును వేగవంతంగా స్పీడ్ అఫ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం సెంటర్లలో ఉన్న అటువంటి. ఇన్చార్జిలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని వెంట వెంటనే ధాన్యము ను రైస్ మిల్లర్లకు తరలించాలి అన్లోడ్ వెంటనే చేయించాలి మరియు వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చెయ్యాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికారులు అలసత్వం వహించి నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ధాన్యము కొనుగోలు చేసిన వెంటనేత్వరగా మిల్లర్లకు పంపిస్తామని రైతులు ఎలాంటి



ఇబ్బందులు పడ్డని అన్ని ఏర్పాట్లు లారీ లోడింగ్ అయిన వెంటనే పిల్లలకు పంపుతాం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్ బీర్పూర్ తహసిల్దార్ సుజాత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామానికి చెందిన తోట లక్ష్మి ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో శుక్రవారం మధ్యాహ్నం దగ్ధం అయింది. స్థానికంగా జరిగిన వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంట్లో మంటలు చెలరేగాయి స్థానికుల సహాయంతో మంటలను ఆర్పారు. ప్రమాదంలో సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ఇంట్లోని వస్తువులు, తినుబండారాలు, దుస్తులతోపాటు సుమారు పదివేల నగదు కూడా పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితురాలు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆర్ఐ రాజేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి పరిశీలించారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు, గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన బేతి కృష్ణ (38) మానసిక స్థితి తో గురువారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు కుటుంబ సభ్యులు పోలీసులు కథనం ప్రకారం తక్కలపల్లి గ్రామానికి చెందిన బేతి కృష్ణ గత 03 సంవత్సరాలుగా మానసిక అనారోగ్య సమస్యతో బాధ పడుతూ, వైద్యం పొందిన తర్వాత కూడా అతని ఆరోగ్యం బాగా కాలేదని, చాలా డబ్బులు హాస్పిటల్లో ఖర్చు పెట్టి కూడా తన ఆరోగ్యం బాగా కాలేదని, మానసికంగా కోల్పోయి తన జీవితంపై విరక్తి చెంది తన గదిలోని గురువారంరాత్రి సీలింగ్ ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతుడి తల్లి బేతి సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గంగారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. మండలంలోని కునారం గ్రామానికి చెందిన ఎండి అక్రమ్ (27) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆటో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. అక్రమ్ శుక్రవారం పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనం పై స్వగ్రామమైన కూనారం వెళ్తుండగా గంగారం గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనమునకు ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొన్నది. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎండి అక్రమ్ తలకు చేతులకు గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎండి అక్రమ్ కు భార్య సమీరా బేగం, తల్లిదండ్రులు అక్బర్, రేష్మ బేగం ఉన్నారు. మృతి చెందిన తన కొడుకుని చూసి తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురు హృదయాలను కలిచి వేసింది. సంఘటన స్థలాన్ని ఎస్సై వెంకటేష్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ఆస్పత్రికి తరలించారు. ట్రాలీని పోలీస్ స్టేషన్ తరలించి డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వ్యవసాయ బావిలో ట్రాక్టర్ బోల్తా

## - వ్యక్తి మృతి

**సూర్య కొడిమ్యాల**



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ట్రాక్టర్ పడి డ్రైవర్ మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామానికి చెందిన మాట్ల చిన్న పెద్దులు(61) ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మల్లాపూర్ శివారులో గల శనిగారపు రమేష్ కి చెందిన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో భూమి చదును చేస్తుండగా రివర్స్ వెళ్లే క్రమంలో సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. మృతుడి భార్య మాట్ల సత్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. రాజు తెలిపారు.

# వేసవిలో సక్రమంగా విద్యుత్ సరఫరా చేశాం

## - పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ మాధవ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



వేసవిలో ముందస్తుగా రూపొందించిన కార్యాచరణ పక్కాగా అమలు చేశామని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసినట్లు పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ మాధవ రావు తెలిపారు. గత సంవత్సరం నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం వలన విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్లగోదావరిఖని గౌతమి నగర్ ఎస్ఎస్ ప్రాంతాలలో కొత్తవి 1.5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, రామందిర్, పిజి సెంటర్ ఎస్ఎస్ ప్రాంతాలలో 5 ఎంవిఏ నుండి 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచడం జరిగిందని వివరించారు. ఈ ప్రాంతాలలో పవర్ ట్రాన్స్ఫార్మర్లను కొత్తవి సామర్థ్యం పెంచడం వలన విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివారించగలిగాం అని తెలిపారు. అలాగే ఇప్పటివరకు 140 ఎన్ ఓ ఎస్ కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 34 ఎన్ ఓ ఎస్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని చెప్పారు. ఇలా కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం వలన ఓవర్ లోడ్ ఇబ్బంది లేకుండా చేయగలిగామన్నారు. గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, Godhavarikhani , కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాల్లో ఓవర్ లోడ్ తగ్గించగలిగామని, గత నవంబర్ నెల నుండి నిరంతరంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటూ వేసవి కాల ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని వెళ్లడం వలనే విజయవంతం అయ్యిందని చెప్పారు. ఇదివరకు 33/11 కెవి సబ్ స్టేషన్లలలో ఒకే విసిబిపై 2 లేదా అంత కంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కెవి ఫీడర్లు ఉండేవని, ఇలా కలిసి ఉన్న ఫీడర్ల లో అంతరాయాలు ఏర్పడినప్పుడు ఒక ఫీడర్లో అంతరాయం ఏర్పడితే,l అంతరాయం ఉన్న ఫీడరుతో పాటు మిగతావాటికీ కూడా అంతరా యం ఏర్పడేదన్నారు. దీనిని నివారించడానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ఎక్స్టెన్షన్/ ప్రత్యేక మైన వీసీబీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా అన్ని ఫీడర్లు వేరుగా చేయడం వలన విద్యుత్ అంతరాయాలు తగ్గాయని వివరించారు. ఇలా ఇప్పటివరకు 17 ఎన్ ఓ ఎస్ వీసీబీలు ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయాలు తగ్గించగలిగామన్నారు. 33 కెవి ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ నుండి మరొక 33/11 కెవి సబ్ స్టేషన్ కు, అలాగే ఒక 33/11కెవి సబ్ స్టేషన్ నుండి మరొక 132/33కెవి సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33 కెవి లైన్ నుండి మరొక 33కెవి లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం సులువుగా ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన లేదా సాంకేతికంగా సమస్యలు ఏర్పడినప్పుడు సబ్ స్టేషనల నిర్వహణ చేపడుతున్నప్పుడు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడానికి ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందని వివరించారు. ఇప్పటివరకు 22 కిలోమీటర్ల మేర 8 సబ్ స్టేషన్ల కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పెద్దపల్లి, ఓదెల, పోత్కపల్లి,కన్నాల, కిలావనపర్తి ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఉందన్నారు. కొన్ని చోట్ల పనులు పురోగతిలో ఉన్నవని వివరించారు. ఎక్కడైతే వోల్టేజ్ కు అనుగుణంగా హెచ్చు తగ్గులు లేకుండా ఉండటానికి లైన్లలో 16 ఎన్ ఓ ఎస్ 600 కెవిఎఆర్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని, అలాగే 33/11 కేవీ సబ్ స్టేషన్లో 25 ఎన్ ఓ ఎస్, 1 ఎంవిఏఆర్, 2 ఎంవిఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటి వలన విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి దోహదపడుతుందని, వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్లు ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినందుకే, ఎటువంటి అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధతో పనిచేయడం వలనే విజయవంతం అయ్యిందని తెలిపారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజాకుమారి-రాజిరెడ్డి పెళ్లి రోజు సందర్భంగా నాగేపల్లి, రత్నాపూర్ గ్రామాల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మిర్యాల రాజి రెడ్డి యువసేన సభ్యులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు మిరియాల రాజిరెడ్డి అని తెలిపారు. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం అని, అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం, మిర్యాల రాజి రెడ్డి యువసేన సభ్యులకు నిరుపేదలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, వీరగోని సంతోష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రావు, గండి శ్రీనివాస్, చంద్ర శేఖర్, రాఘవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన రజక సంఘం నాయకులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలో జూన్ 2 సోమవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ మడేలే శ్వర స్వామి జాతరకు హాజరుకా వాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి పట్టణ రజక సంఘం అధ్యక్షులు బొద్దుపల్లి రామ్మూర్తి శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఇటీవల రజక సంఘం అధ్యక్షులుగా నియమితులైన రామ్మూర్తిని రామకృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానిం చారు.రజక సంఘం నాయకులు, బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, ఓబీసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, పర్స సమ్మయ్య, గాదె రంజిత్ రెడ్డి, బెజ్జంకి దిలీప్,రావర్తి గోపి, బొద్దుపల్లి శ్రీనివాస్, గుడికందుల సాయి, సందీప్ లు పాల్గొన్నారు.

## రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కు సిద్ధంగా ఉండాలి

**-మంథని వ్యవసాయ శాఖ ఏడీఏ అంజనీ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కు సిద్ధంగా ఉండాలని మంథని వ్యవసాయ శాఖ ఏడీఏ అంజనీ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం, సిద్ధపల్లి, నాగారం గ్రామాల్లో వ్యవసాయ శాఖ, కెవికె రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో "వికాసిత్ కృషి సంకల్పా అభియాన్" అనే ముందస్తు ఖరీఫ్ రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని వ్యవసాయ శాఖ ఏడీఏ అంజనీ, కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డా.వెంకన్న, డా.కిరణ్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కి సిద్ధంగా ఉండాలని, సహజ వ్యవసాయ సాగు పద్ధతులు, ముందస్తు సాగు విధానం గురించి ప్రత్యేకంగా వివరించారు. అధీకృత విత్తన షాపుల్లో నే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన రశీద్ పంట కాలం పూర్తి అయ్యేవరకు దగ్గర భద్రంగా పెట్టుకోవాలన్నారు. అధిక దిగుబడులు ఇచ్చే చీడపీడలు తట్టుకునే విత్తనాలు విత్తుకోవాలన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవాలన్నారు. పశువుల పేడ, కోళ్ళ ఎరువు, తదితర సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. నాటు వేయడానికి ముందు పచ్చిరొట్ట ఎరువు పంటలు వేసి భూమిలో కలియ దున్నాలి అన్నారు. పురుగు మందులు అవసరానికి మించి వాడకూడదు అన్నారు. ఎరువులు యాజమాన్యం చీడపీడల యాజమాన్య పంట తొలి దశల నుండి యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అన్నారు. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాస్త్ర వేత్తల సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఐసిఏర్ ప్రధాన శాస్త్రవేత్తలు డా.సురేష్, డా.బాబ్జీ, డా.పాల్ యాదవ్, ఎన్ ఎమ్ ఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త డా.గిరీష్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, ఏ ఈ ఓ లు అనుష, శ్వేత మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా పురస్కారం అవార్డు అందజేశారు



**సూర్య యైటింక్లైన్ కాలనీ.**

8ఇంక్లైన్ కాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా శుక్రవారం రామగుండం శాసన సభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో భవానీ ఫంక్షన్ హాల్ లో 10th class విద్యార్థులను. శ్రీధర్ బాబు పురస్కారం అవార్డ్ 2025 ప్రధానం చేశారు నిరుపేదలకు అన్నదానం చేయడంజరిగింది అనంతరం కేక్ , కట్ చేసి సీట్ల సంబరాలు జరుపుకున్నారు నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్రంలో పెట్టుబడుల గురించి తప్పిస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాయకుల సమక్షంలో నిరుపేదలతో కలిసి ఇట్టి మహత్తర కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మర్రెలి రాజిరెడ్డి జాకుల దామోదర్ సాగంటి శంకర్ తిరుపతి రెడ్డి దేవనపల్లి చక్రపాణి యాదగిరి తిరుపతి అనుము రాములు కేశవులు మెతుకు అవినాష్ అప్సర్ మహేష్ కుమార రాకేష్ సునీతా సంభ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ , తాజా మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మహిళా, మైనారిటీ, ఎన్.ఎస్. యు.ఐ, యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే సహకారం తో హైమస్ లైట్ల ఏర్పాటు

**కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే సహకారంతో హైమస్ లైట్లను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిలివేరి నారాయణ, వైస్ చైర్మెన్ గడ్డం జీవన్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమం శంకర్, మల్లేశం,జలంధర్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల రక్తదానం

**సూర్య పాలకుర్తి.**



మంత్రి శ్రీధర్ బాబు పుట్టిన రోజు సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకు లు మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య ఆధ్వర్యంలో రక్తదానాన్ని నిర్వహించారు. శ్రీధర్ బాబు ప్రజల మనిషి అని ఆయన పుట్టినరోజు తల సేమియా వ్యాధిగ్రస్తుల కు ఉపయోగపడే ఉండా లని ఆలోచనతో రక్తదానాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. మొత్తం 44 మంది రక్తాన్ని దానం చేశారని రెడ్ క్రాస్ సహకారాలతో క్యాంపు నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సమ్మయ్య తోపాటు , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అర్కల సతీష్, ఇతర నాయకులు మాజీ ఎంపీపీ గంగాధర రమేష్, సూర సంతోష్, కాల్వ అంజయ్య, బూతగడ్డల రమేష్ ముదిరాజ్ బదావత్ శంకర్ నాయక్, లాల్ సింగ్ కుమార్ గౌడ్ తలారి శంకర్ సొంతపురి కనకయ్య మాదాసు రమేష్, సంపంగి కుమార్ సురేష్ మైనారిటీ నాయకుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి సహకారం

**సూర్య పాలకుర్తి.**

మండలంలోని బామ్లా నాయక్ తండ రాజీవ్ తండాలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఇస్లావత్ సమ్మయ్య ను తండావాసులు అభినందించారు . తండాలోని అభయాంజనేయ స్వామి ఆలయానికి శుక్రవారం నూతన ద్వారాన్ని ఏర్పాటు చేశారు. తన తండ్రి ఇస్లావత్ పాపయ్య జ్ఞాపకార్థం సమ్మయ్య ఆలయానికి నూతన ద్వారాన్ని అలాగే ఇతర సహాయ సహకారాలన్నీ అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగానే శుక్రవారం నూతన ద్వారానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సమ్మయ్య దంపతులతో పాటు తండాకు చెందిన పలువురు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ఐటీ, శాసన సభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశా రు. అనంతరం పెద్ది కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి





నేటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ సూచనల మేరకు వివిధ హోదాల్లో బాధ్య తలను చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు. శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో స్పీకర్‌గా సేవలను అందించారని, తండ్రి మరణానంతరం వారస త్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానీకానికి అందుబా టులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకు డని కొనియాడారు. నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసిన గొప్ప నాయకుడు శ్రీధర్ బాబు అని, ముఖ్యంగా మానిఫెస్టో చైర్మన్ గా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత శ్రీధర్ బాబు దేనని అన్నారు. సభాముఖంగా వారికి జన్మదిన శుభా కాంక్షలను తెలియజేస్తూ వారు నిండు నూరేళ్ల ఆయురారో గ్యాలతో ఉండాలని సీతారామచంద్ర స్వామిని వేడుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజ య్య, మ్యాదద తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మద్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరం జీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విద్యార్థుల వేసవి సెలవుల శిబిరం

**- క్రీడాకారులకు రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ క్రీడా సామాగ్రి వితరణ**

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులకు ఈతరం యువజన సంఘం గాలిపల్లి వారి ఆధ్వర్యం లో నిర్వహించిన వేసవి సెలవుల్లో కబడ్డీ, వాలీబాల్ శిక్షణ శిబిరం కార్య క్రమం 29 రోజులపాటు కొనసాగి శుక్రవారం తో ముగిసింది. ఈ సంద ర్భంగా క్రీడ శిక్షణ లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు గాలిపల్లి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ వారు టీ షర్ట్స్, వాలీబాల్స్, క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం నిర్వహించడానికి తోడ్పాటుకు కృషి చేసిన ఈతరం యువజన సంఘం, రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సానబాబు కృషిని గుర్తు చేసుకుంటూ, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించ డానికి టీ షర్టులను అందజేసినటువంటి దాతలను అభినందించారు. విద్యా ర్థులు క్రీడ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రయత్నిస్తూ ఉండాలని కోరారు. ఈ సమావేశం లో ఈతరం యువజన సంఘం అధ్యక్ష కార్య దర్శులు, గోవికారి నరేష్, ఎంద్ర సాయి గణేష్, సభ్యులు, గాలిపల్లి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బద్దం రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి జలంధర్ రెడ్డి, ఫుల్లుగారి సుధీర్ రెడ్డి, మిట్టపెల్లి ఈశ్వర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, పి డి సాన బాబు, ఫ్రెష్ చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ చేరాల వంశీ, ఉపాధ్యా యులు రాజు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.



## సబ్ - జూనియర్ బాలికల ఓపెన్ హాకీ ఎంపిక

**సూర్య, హుజురాబాద్**

సబ్-జూనియర్ బాలికల విభాగానికి సంబంధించిన ఓపెన్ హాకీ సెలెక్షన్లు జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు సికింద్రాబాద్‌లోని ఆర్.ఆర్.సి రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరి తిరునగరి శ్రీనివాస్ శుక్రవారం తెలి పారు. ఈ సెలెక్షన్లలో పాల్గొనదలచిన బాలికలు తప్పనిసరిగా తమ పేరును మే 31 సాయంత్రం లోపు ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్‌తో సంబంధిత జిల్లా హాకీ అసోసియేషన్ ఇంచార్జి కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. సెలెక్షన్లకు హాజరయ్యే బాలికలు గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డు లేదా సంబంధిత ఐడి కార్డును వెంట తీసుకురావలసిందిగా ఆయన తెలిపారు.

## ప్రతిష్ఠాపనకు సిద్ధమైన పోచమ్మ తల్లి నూతన ఆలయం

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నేటి నుండి నూతన ఆలయంలో మూడు రోజులు అమ్మవారి ప్రతిష్టాపన ఉత్స వాలు నిర్వహించబడును వేద పండితులు సాగర్ పంతులు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉత్సవాలో పాల్గొని తీర్థ అన్న ప్రసా దాలు స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాకు పొందవలెనని తడగొండ పోచమ్మ ఆలయ వారు తెలిపారు.

## మృతుని కుటుంబానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల అనారో గ్యంతో మృతి చెందిన హుజురా బాద్ మండలం రాజపల్లె గ్రామా నికి చెందిన అలు మల్ల సరేందర్ రెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతునికి తనకు గల అనుబంధాన్ని, టిడిపిలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మృతుని కుమారుడు రామకృష్ణారెడ్డి బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని కొలనూర్, వెంకట్రావుపేట, సుద్దాల, శివం గలపల్లె గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా స్థానిక నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తూ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గీత, ఎంపిడివో శంకర్ రెడ్డి, ఏఈ సాయి ప్రసన్న, మాజీ కోప్షన్ మెంబర్ అబ్దుల్ రషీద్, నాయకులు నాలుక సత్యం, వీరవేణి తిరుపతి యాదవ్, పల్లె రవీందర్ రెడ్డి, మంతెన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయ కులు, ఆటో యూని యన్ మాజీ అధ్యక్షులు బత్తుల దేవరాజు అనా రోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురు వారం తెల్లవారుజామున మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దేవరాజు పిల్లల పై చదువులకు తమ వంతు చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, అంజద్ పాషా, సాయి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్తులు

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నాగారం ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయులను శుక్రవారం గ్రామ స్తులు సన్మానిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించటానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దుంపటి రమ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు తీగల వెంకటేశ్వర్లు, సభ్యులు ఊరటి మధు, వద్దూరు లక్ష్మణ్ కీసర శివ, బ్రహ్మచారి, సాయికుమార్ భాస్కర్, ప్రైమరీ స్కూల్ శ్రీలత, అంగన్వాడి టీచర్ అంజలి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**- ఎంపీడీవో**

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని కోరేం, బూరుగుపల్లి, తడ గొండ గ్రామా లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమ జయశీల. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, తడగొండ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ సత్తయ్య, నరసయ్య, వెంకటేష్, అంజయ్య, లక్ష్మణ్, కేశవరెడ్డి, రఫిక్, మండల నరేష్, గుడి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సుమలత, అధికారులు హౌసింగ్ ఏఈ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ హైమద్ హుస్సేన్, బుర్ర రాజు, చింతలకోటి రమ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో చెట్లు నరికితే చర్యలు తప్పవు

**- ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్**

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలో అడవిలో ఉన్న చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్ గిరిజను లకు సూచించారు. శుక్ర వారం పలు తండాల్లో అటవీ సంరక్షణ కార్యక్రమంపై అవగాహన కల్పిం చారు. ప్రభుత్వ భూముల్లో ఉన్నటువంటి చెట్లను నరికిన తొలగించిన వాళ్లా చట్టం కింద కేసు నమోదు అవుతుందన్నారు. అటవీ లో చెట్ల వల్ల మన చుట్టుపక్క ప్రాంతాలకు పర్యావరణ కాలుష్యం నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు మోహన్ లాల్, అంజలి, భూలక్ష్మి, సకరం, రంజిత్, పద్మలత, శ్రావణ్ కుమార్, కలిమ్, సతీష్, శ్రీకాంత్, కిరణ్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## - నూతన మహిళ సమాఖ్య ఏర్పాటు – కేక్ కట్ చేసిన షాకీర్ సిద్ధికి

**సూర్య మెట్‌పల్లి**

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా 25 మహిళా సంఘాలతో కలిపి శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను షాకీర్ సిద్ధికి కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణంలో అభివృద్ధి జరుగుతుందని. పట్టణం లోని 12 వ వార్డులో కోటి 50 లక్షలతో సిసి రోడ్డ నిర్మాణం, కోటి యాభై లక్షలతో మురుగు



కాలువల నిర్మాణం, మరో కోటి 50 లక్షలతో అర్బన్ కాలనీలో అమృత్ టు స్కీం ద్వారా ఇంటి ఇంటికి తాగునీటి పైపులైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గతంలో సోనియా గాంధీ, ఇందిరాగాంధీ పేరుతో సమైక్య సంఘాలను ఏర్పాటు చేశామని ఆ సంఘాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని. శ్రీధర్ బాబు పేరు పై ఏర్పడిన సంఘం కూడా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబుకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు కవిత, ఆర్పీ రమ్య, సోనియా గాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య, ఉపాధ్యక్షురాలు దారంగుల లక్ష్మి, కార్యదర్శి మాగిని స్వప్న, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అరిసెల మాధవి, హసీనా, నాగమ్మ, ధరంగుల పోసాని, ఎండి జాకీర్, సాహెబ్ శ్రీను, సోహెల్, అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో అమ్మవారికి కుంకుమార్చన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తొమ్మిదవ శుక్రవారం చవితి పర్వదినం పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మవారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వద్దగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు మహిళా సమితి సభ్యులు లత, జయశ్రీ, అన్నపూర్ణ, భాగ్య లక్ష్మి, ప్రియాంక, భవాని, 'తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్


**సూర్య మల్యాల**



క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు... శుక్రవారం మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో క్షయ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. ప్రతి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి ఉచితంగా మందులు అందజేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో MLHP ఆయన సుస్మిత, సూపర్వైజర్లు రాజమ్మ, మంకిడి శ్రీనివాస్, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, ఎల్ టి రాజేందర్, ఏఎన్ఎం లు సుశీల,కవిత , ఆశా కార్యకర్తలు తదితరుపాల్గొన్నారు.

## తహసీల్దార్ కు ఘన సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలం కేంద్రంలో నూతన తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన తహసీల్దార్ గుగ్గిళ్ల రమేష్, బదిలీ పై వెళ్లిన తహసీల్దార్ వీర్ సింగ్, ఆర్ఐ సురేష్ లను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, నాయకులు నల్ల బాపు రెడ్డి, మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్ గౌడ్,రాజరెడ్డి, నాగరాజు, గంగా రెడ్డి, సంజీవ్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్య క్రమం

**సూర్య మేడిపల్లి**



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తలు, అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ అనుసం ధానమై రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శుక్రవారం రోజు మండలం లోని కొండాపూర్ గ్రామంలో డాక్టర్ శేషు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు ఎరువుల యాజమాన్యం, పంటల మార్పిడి, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వాడవద్దని సూచించారు. వరి, మొక్కజొన్న పంటలనే కాకుండా పామ్ ఆయిల్ మొక్కల పంటలను వేసుకోవడం వలన రైతులకు ఎక్కువగా లాభాలు వస్తాయని తెలిపారు. జనుము, జీలుగు వంటి పచ్చిరొట్ట పంటలను సాగుచేసి భూసారాన్ని పెంచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మంజుల, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ పేరుతో ఫేక్ కాల్స్

- లైసెన్స్ తీసుకోవాలని ఆదేశాలు
- లేకుంటే షాప్ లు సీజ్ చేస్తామని బెదిరింపు
- భయాందోళనలో వ్యాపారులు

**సూర్య మెట్‌పల్లి:-**




పట్టణ మున్సిపల్ కమిషనర్ పేరుతో ఫేక్ కాల్స్ పట్టణ వ్యాపారులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఓ గుర్తు తెలియని వ్యక్తి పట్టణంలోని కొందరు వ్యాపారులకు 082476 49631, 8092677746 నంబర్ ల నుండి మున్సిపల్ కమిషనర్ మోహన్ ను మాట్లాడుతున్నాను అంటూ కాల్స్ చేస్తూ మీ షాప్ ల లైసెన్స్ గడువు ముగిసింది, మీరు బకాయిలు చెల్లించి లైసెన్స్ పునరుద్ధరించుకోవాలని.లేదంటే మీ షాప్, వ్యాపారం మూసివేస్తామని లైసెన్స్ డబ్బులు ఫోన్ పే చేయాలని చెప్పడంతో ఒక్కసారిగా వ్యాపారులు అయోమయానికి, భయాందోళనకు గురయ్యారు. మున్సిపల్ అధికారులు ఫోన్ పే చేయాలని అడిగారని గ్రహించిన కొందరు వ్యాపారులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి తమకు వచ్చిన ఫోన్ కాల్స్ పై ఆరాతీశారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మోహన్ ను (సూర్య విలేకరి) వివరణ అడగగా తన పేరుతో కొందరికి ఫేక్ కాల్స్ వచ్చినట్లు తెలిసిందని,ఆ నంబర్ ల ఆధారంగా ఫేక్ కాల్స్ చేస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని ఫేక్ కాల్స్ కు ఎవరు స్పందించకూడదని, మున్సిపల్ లో ఫోన్ పే ద్వారా లావాదేవీలు జరగవని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## తక్కల్లపల్లి,కథలాపూర్ లో ప్రధాని చిత్ర పటానికి బిజెపి పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో తక్కల్లపల్లి, కథలా పూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జిల్ల అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి 14 రకాల వివిధ పంటలకు మద్దతు ధరకు పెంచాడాన్ని హర్శిస్తూ పంటపై పెట్టిన ప్రతి రైతుకు 50 శాతం లాభాలు వచ్చే విధంగా ప్రణాళికతో మద్దతు ధరను ప్రకటించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ అధ్యక్షుడు కంటే సత్య నారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు, తోట గంగారెడ్డి, జిల్లా సత్య నారాయణ, మేడిపల్లి రాజ రెడ్డి (ఎల్ ఐ సి), బండ అంజయ్య, నరేడ్ల రవి, అల్లకొండ నవీన్ గౌడ్, కొప్పెర తిరుపతి రెడ్డి, కొప్పెర మోహన్ రెడ్డి,గడ్డం జీవన్ రెడ్డి, కషోజి ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, కల్లెద ప్రసాద్, మహేష్, జలంధర్,సొంతారం, భూమయ్య, లింగ మూర్తి, నరేందర్, శ్రీకర్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతి సంఘ కార్యాలయము స్వాధీనం చేసుకున్న నూతన కార్యవర్గం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయం ను కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాధీనం లోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గం గా మేము ఎన్నికయ్యామని,నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయక పోవడంతో సాధారణ సభ్యులు, విలేకరుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని,రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్,ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు

### - కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య

**సూర్య కోరుట్ల రూరల్**



వయోవృద్ధులను వేధిస్తే ఆర్డీవో జీవాకర్ రెడ్డి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. .శుక్రవారం జిల్లా సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజేన్స్ కార్యవర్గ ప్రతినిధులు నూతనంగా కోరుట్ల మండల తహశీల్దార్ గా పదవిభాద్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను కలిసి సన్మానించారు. అనంతరం సీనియర్ సిటిజేన్స్ చట్టం పుస్తకాలను తహశీల్దార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజేన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీవో ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు ,సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,వారి కార్యవర్గమును తహశీల్దార్ అభినందించారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,గౌరవ సలహాదారు వెంకటేశ్వరరావు,డివిజన్ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.తహశీల్దార్ కృష్ణ చైతన్యను సన్మానించిన సీనియర్ సిటిజేన్స్ నాయకులు.

# సింగరేణిలో జూన్ 1 నుండి వనమహోత్సవం

- సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు
- "నీటి బిందువు - జలసింధువు" లో ఇప్పటికే పూర్తయిన 48 నూతన చెరువుల నిర్మాణం
- 25కి పైగా చెరువుల్లో పూడిక తీత - మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తి చేయాలి
- సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు - జల సింధువు కార్యక్రమం ప్రగతి, అలాగే వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్దేశ లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు-జలసింధువు కార్యక్రమంపై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారం లోగా పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా.. ఇందులో 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. వర్షాకాలంలో కొత్తగా ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు.పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు (పిపి,పా), కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.డి. ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం (సీపీపీ) ఐత మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు, ఇంకా వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సుమారు 200 మంది సులబ్ కార్మికులు ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారని, వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ లు డిమాండ్ చేశారు. సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-2 పర్సనల్ డీజీఎం అనిల్ కుమార్‌కి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 మంది సులబ్ కార్మికులు సులభ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారని, ఈ సులబ్ కాంప్లెక్స్‌లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని, ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్‌కు నెలకు సుమారుగా 25 వేల రూపాయలు సులభ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని, ప్రతి కాంప్లెక్స్‌కు ఒక కాంట్రాక్టు కార్మికుడు 30 రోజులపాటు పనిచేస్తున్నార న్నారు. కానీ ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని, ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం ఇతర కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్లు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్ గ్రేసియా సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్‌ని తక్షణమే చెల్లిం చాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లు బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, చాలా సులబ్ కాంప్లెక్స్‌లు అసౌకర్యంగా ఉన్నాయని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు డి.బుచ్చమ్మ, స్వరూప, మల్లయ్య, మల్లేష్, సరోజన, రాజేశ్వరి, పద్మ పాల్గొన్నారు.




# 'ఖని'లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణ ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాజ్ ఠాకూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకవచ్చేందుకు నిత్యం కృషి చేస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన మరొక కార్యక్రమంలో శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, దీటి బాలరాజు, కొలిపాక సుజాత మల్లయ్య, ప్రకాష్, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, ముస్తఫా, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బాబుమియా, దశరథం కుంట పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య, మల్లాపూర్**

మండల కేంద్రంలోని బాలికల మినీ గురుకుల పాఠశాలలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశం పొందడానికి ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్సీవో డి.యస్ వెంకన్న, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనమాల లక్ష్మీ ప్రియాంక తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు, రెండవ తరగతిలో 12, మూడో తరగతిలో 01, ఐదవ తరగతిలో 15 సీట్లు భర్తీ చేయనున్నామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జూన్ 06 తేది లోపు మల్లాపూర్ బాలికల మినీ గురుకుల పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని వివరాలకు (9705916567) సంప్రదించాలని అన్నారు.

## సింగరేణిలో జీఎంల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పలువురు జీఎంలను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగూడెం జీఎం(ఐ అండ్ పిఎం) సుంకరి మధుసూదన్ ను రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎంగా, భూపాలపల్లి కెటికె ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.వెంకట రామిరెడ్డి ను హెచ్ ఆర్ డి జీఎంగా, భూపాలపల్లి గ్రూప్ ఏవో జె.వెంకటరమణను ఐ అండ్ పిఎం హెచ్ఓడిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## యాదవులందరిని ఏకతాటి పైకి తీసుకొస్తాం

- జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**సూర్య, ఇబ్రహీం పట్నం**



జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవులందరిని ఏకతాటి పైకి తీసుకొస్తామని తద్వారా న్యాయంగా యాదవులకు దక్కాల్సిన వాటాను సాధించుకుంటామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.ఇబ్రహీం పట్నం మండలం వర్షకొండ గ్రామ యాదవ సంఘ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొట్ల చిన్నయ్య యాదవ్, మ్యాదరవేని రామంజనేయులు యాదవ్, ముక్కెర లింబాద్రి యాదవ్,గుండెల నాగేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల నాయకులు ముక్కెర వేణు గోపాల్ యాదవ్, పంతంగి వెంకటేష్ యాదవ్,గంగుల మనోజ్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారంన్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.అనంతరం వర్షకొండ గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 24 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించినారు. ఈ కార్యక్రమంలో వర్షకొండ గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు, సంఘ సభ్యులు అప్పా దేవయ్య, ముద్దం చిన్న గంగారాం, ముద్ద నరేష్ యాదవ్,అప్పా మల్లేష్, గణేష్, సాగర్, శంకర్, నడ్పి సాయన్న, ముద్దం దేవరాజ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ కె సేవలు గణనీయం

- సర్టిఫికెట్ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల శారద-కుమార స్వామి(ఆర్ ఎస్ కె) సేవలు గణనీయమని రాష్ట్ర మహిళా బోర్డ్ కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు, జిల్లా వైద్యాధికారి ప్రసన్నకుమారి, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆర్ ఎస్ కె నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ టూల్ కిట్ ప్రదానం సర్టిఫికేట్ లు జారీ చేయడం జరిగింది. సొంత ఖర్చులతో పేద మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రేండ్ల శారద-కుమారస్వామి దంపతుల ఓదార్యాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా.కంకటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిపై సీఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## - 18వ డివిజన్లో బిజెపి పశ్చిమ జోన్ జాడి బాల్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం 18వ డివిజన్లో బిజెపి పశ్చిమ జోన్ జాడి బాల్ రెడ్డి ప్రెస్ సమావేశం నిర్వహించారు. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్న సీఎం రేవంత్ రెడ్డి మేడ్చల్ లో చేపట్టిన కాంగ్రెస్ ర్యాలీలో దేశ ప్రధాని నరేంద్ర మోడీని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని 18వ డివిజన్లో బిజెపి పశ్చిమ జోన్ జాడి బాల్ రెడ్డి అన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం కేవలం రాహుల్ గాంధీ సోనియా గాంధీ మెప్పు పొందడానికి మోడీని విమర్శలు చేయడం వలన కెసిఆర్ కు పట్టిన గతే నీకు పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకోకుండా పదవి రావడం వలన మీకు అహంకారం పెరిగిందని అన్నారు.



మీ కాంగ్రెస్ పార్టీ యొక్క నాడు ప్రధాని లు జవహర్లాల్ నెహ్రూ ఇందిరా గాంధీ వలన దేశం ఆర్థికంగా వెనుకబడడానికి కారణము అయ్యారని అన్నారు చైనా కు లడకు ను, పాకిస్థాన్ కు %జాశీని% ను అప్పగించింది మీ ప్రభుత్వం కాదా ?అన్నారు. ప్రపంచంలో అతి శక్తివంతమైన నరేంద్ర మోడీ అని మీకు తెలియదా ! ఎన్నిసార్లు అయిన మోది దగ్గరగా వెళ్లి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా అన్నావ్ కదా మర్చిపోయావా, రాష్ట్రంలోని పాలన వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ముందు పాలన చేయడం నేర్చుకో అనేక హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నావని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకో మోడీపై పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడితే బిజెపి కార్యకర్తలు మెంటల్ ఆసుపత్రికి పంపిస్తారని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, రిటైర్డ్ టీచర్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ నరసింహారెడ్డి, బిజెపి సీనియర్ జిల్లా నాయకులు పొంగల రాజి రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్ బూత్ అధ్యక్షులు పింగిలి ప్రతాపరెడ్డి, బండ రాకేష్, రమేష్ చంద్ర సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి హై పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

## శిక్షణ పూర్తయిన విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

**సూర్య కొత్తపల్లి**



సీతారాంపూర్ లోని ఐ వి హై పాఠశాలలో వ్యవస్థాపకులు పసుల మహేష్ , కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి సమక్షంలో గత 30 రోజులుగా వేసవి కాల శిక్షణ శిబిరం (సమ్మర్ క్యాంప్ ) ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గారి చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ , ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ పరిజ్ఞానంతో కూడిన మెరుగైన విద్యను ప్రభుత్వం ప్రోత్సాహంతో ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యార్థులకు అందించామని వారి పేర్కొన్నారు .కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి చిగురు మామిడి ,కమ లాపూర్ ,ఆరెపల్లి ,కొత్తపల్లి ,మరియు ,హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి దాదాపు 150 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని , డి సి ఎ ,డిప్లమా కంప్యూటర్ అప్లికేషన్ ,ఎమ్మెస్ వర్డ్ ,ఎంఎస్ ఎక్సెల్ , నోట్ , ఎమ్మెస్ పవర్ పాయింట్ ,మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( %కా ×% ) గురించి 30 రోజులపాటు ఎంతో ఆసక్తితో నేర్చుకున్నారని వారు పేర్కొన్నారు . ఈ మేరకు పాఠశాల యాజమాన్యం కలిమినేషన్ ప్రోగ్రాం ను నిర్వహించి క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ,మరియు డిస్టిక్ యూత్ ఆఫీసర్ రాంబాబు గారి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పసుల మహేష్ ,కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ,విద్యార్థులు ఈ కోర్సులు నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో కంప్యూటర్ స్కిల్స్ వారికి ఎంతో ఉపయోగపడతాయని ,ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేందుకు ఐవీ హై పాఠశాల యజమాన్యం సిద్ధంగా ఉంటుందని చైర్మన్ పసుల మహేష్ పేర్కొన్నారు.



# వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులపై ఎస్టీయూ ప్రాతినిధ్యం

## - నూతన డిఇఒను కలిసిన ఎస్టీయు జిల్లా శాఖ

**సూర్య కరీంనగర్**

జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మొండయ్యని ఎస్టియు జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా కొన్ని నోట్ పుస్తకాలు, పెన్నులు వారికి అందజేశారు. అనంతరం పలు సమస్యలపై జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.వీలయినంత తొందరగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాలతో సంధాన సమావేశం ఏర్పాటు చేయాలని, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు జరగనున్న వర్క్ అడ్జస్ట్మెంట్ లో ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని, ఎఫ్ఎసి బాధ్యతలు నిర్వహిస్తున్న పాఠశాలలో వారి స్థానంలో మరొక సబ్జెక్టు ఉపాధ్యాయున్ని నియమించాలని సర్దుబాటు ప్రక్రియ సజావుగా సాగాలని వారు డిఇఓకి ప్రాతినిధ్యం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ లను కొనసాగించుటకు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు... కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్ట రవీంద్ర చారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, కొట్టె లక్ష్మణరావు, వెలిచాల వెంకటస్వామి, మహాదేవుని నారాయణస్వామి, జిల్లా బాధ్యులు కోట శ్యామ్ కుమార్, దేవనూరి రఘు, సమ్మయ్య, తాటిపాముల శ్రీనివాస్, రామకృష్ణ, మధు కుమార్, రవీంద్ర నాయక్, లక్ష్మీ రాజం, వినోద్, సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డు గుండేటి యోగేశ్వర్ కు సన్మానం


**సూర్య కరీంనగర్**



రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త, అంతర్జాతీయ జీవవైద్య సదస్సు అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(నీరు చెట్టు నేల) వాల్టా ఆక్ట్ అథారిటీ రాష్ట్ర సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గద్దె రవికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్, బూట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండెటి యోగేశ్వర్కవి,రచయిత, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రకృతి ప్రేమికుడు రచయిత కవిగా అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రతిభను భారత ప్రభుత్వం గుర్తించి అప్పటి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ గోవింద్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారనీ గుర్తు చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ను తాము కలవడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు సత్కారం చేయడం మర్చిపోలేని అనుభూతి కలిగించిందని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

# పైడి జైరాజ్ పేరిట అవార్డు నెలకొల్పిన రేవంత్ రెడ్డికి దన్యవాదాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణకు చెందిన బాలీవుడ్ నటుడు పైడి జైరాజ్ పేరిట జాతీయ స్థాయిలో అవార్డు నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వం తొలి అవార్డును దర్శకులు మణిరత్నంకు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీనియర్ జర్నలిస్ట్,దర్శకులు రామ్మోహన్ నాయుడు, కాసారం రమేష్, జైరాజ్ కుటుంబ సభ్యులు, కవి రచయిత అన్నవరం దేవేందర్, కవి,వ్యాఖ్యాత మాడిశెట్టి గోపాల్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శికె. లక్ష్మీ గౌతమ్ లు దన్యవాదాలు తెలియజేశారు. వారు మాట్లా డుతూ గత సెప్టెంబర్ నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను పైడి జైరాజ్ పై రూపొందించిన "ది ఇండియన్ ఫస్ట్ యాక్షన్ హీరో" పైడి జైరాజ్" టేబుల్ బుక్ ఆవిష్కరణ సందర్భంగా జైరాజ్ పేరిట జాతీయ అవార్డు, ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలని చేసిన విన్నపాన్ని మన్నించి ఈ రోజు జైరాజ్ పేరిట అవార్డు నెలకొల్పడం అభినం దనీయం. ఈ అవార్డు కార్యక్రమానికి జైరాజ్ కుటుంభ సభ్యులను ఆహ్వా నించి, వారి సమక్షంలో అవార్డు ప్రధానం చేయాలని కోరుతున్నామని అన్నారు.

**రవిచంద్ర కృషి అభినందనీయం....**

మరుగున పడ్డ కరీంనగర్ ముద్దుబిడ్డ పైడి జైరాజ్ జీవిత చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చిన సీనియర్ జర్నలిస్ట్, ఫిల్మ్ క్రిటిక్ పొన్నం రవిచంద్ర కృషి అభినందనీయం. 2005 వ సంవత్సరం నుండి వివిద పత్రికలలో జైరాజ్ పై అనేక వ్యాసాలు రాసిన రవిచంద్ర 2018 లో పైడి జైరాజ్ పై డాక్యుమెంటరీ రూపొందించి 6 అంతర్జాతీయ అవార్డులు అందుకుని జైరాజ్ జీవిత చరిత్రను ప్రపంచానికి తెలియచేసారు. గత ఏడాది జైరాజ్ పై అద్భుతంగా టేబల్ బుక్ రూపొందించి ప్రజాబాహుళ్యం లోకి తీసుకు రావడమే కాకుండా ఆయన పేరిట జాతీయ అవార్డు నెలకొలిపేలా కృషి చేసినందుకు ఆయనను అభినందిస్తున్నమని అన్నారు.

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు స్థానిక గాంధీ చౌక్ లో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు అనంతరం జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం జరిపారు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని ఆయన ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగురి సదానందం సాయిని రవి, దేశిని కోటి మార్కెట్ వైస్-చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అల్లం చంద్రయ్య, ప్రభు దాస్, బుర్ర కుమార్ గౌడ్, రాజమౌళి, ముద్దమళ్ళ రవి,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

**సూర్య మెట్పల్లి**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని సుజిత్ రావు నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కాంగ్రెస్ కిషన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,మొగిలిపేట విడిసి మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్,ఎండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,బైండ్ల శ్రీకాంత్,సల్ల సునీల్, దామ రాజేశ్,మొగిలి రాజేందర్,పిట్టల వెంకటేష్, కుందేల హరీష్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఐకెపి ఆధ్వర్యంలో ముగిసిన వరిధాన్యం కొనుగోళ్ళు

**కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలో శుక్రవారం సెర్ప్ ఐకెపి ఆధ్వర్యంలో యాసంగి 2025 సీజన్ కు గాను 11 సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి అయినట్లు ఇంచార్జ్ అంకం పద్మ తెలిపారు ఇ%శీ%దుకు సహకరించిన జిల్లా అధికారులకు మండలాధికారులకు రైతులకు ట్రాన్స్పోర్ట్ వారికి రైస్ మిల్ వారికి ప్రజాప్రతినిధులకు కొనుగోలు కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - యుటిఎఫ్ ప్రచార జాత పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలపై కరపత్రాన్ని ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాత కరపత్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024 డిఎస్సీ నిర్వహించి 11,000 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు.సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల ప్రమోషన్స్ ట్రాన్స్ఫర్స్ నిర్వహించిందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద 1000 కోట్ల నిధులతో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మతులు, విద్యుదీకరణ,మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. తనకు హాస్టల్ విద్యార్థిగా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే డైట్ చార్జీలను 40 శాతం అదనంగా పెంచారన్నారు. 11,600 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని ప్రతి నియోజకవర్గానికి నిర్మించ తలపెట్టిందన్నారు.నూతన మార్కెట్ నైపుణ్యాలను అందిపుచ్చుకొని తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉపాధి పొందడానికై 6,017 కోట్లు వెచ్చించి తెలంగాణ స్కిల్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మిస్తుందన్నారు. పాఠశాల విద్య అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,పాఠశాలల్లో నమోదు పెంచడానికి యుటిఎఫ్ నిర్వహిస్తున్న ప్రచార జాతను అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్,జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, జిల్లా కార్యదర్శులు డాక్టర్ వోల్లాల శ్రీనివాస్,ముల్కల ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**సూర్య ఓదెల**

జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ%ఇ%ఈఐ పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన%శ్% సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు గ ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు మన ప్రియతమ నాయకులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు ,ఎంపీ వంశీ నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. జూన్ 2 న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలకల కరుణాకర్ రెడ్డి , చింతకుంట వెంకటరెడ్డి , అనుకూరి



పురుషోత్తం రెడ్డి , పెద్దిరెడ్డి రాజిరెడ్డి , పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి , మొగిలి పోచమల్లు , కొమురయ్య , లింగమూర్తి , సదయ్య , రాజయ్య , మద్దూర్ రాజయ్య , మద్దూర్ కొమురయ్య , మొగిలి సంపత్ , అనిల్ , పిల్లి రాజయ్య పాల్గొన్నారు.



# ఘనంగా ఐటి మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

8వ,కాలని 18వ డివిజన్ రాష్ట్ర ఐటీ శాసనసభ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా శుక్రవారం రోజున పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో 18వ,డివిజన్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ వారి రాజకీయ చరిత్రలో ఒక మచ్చలేని వ్యక్తిగా అందరితో కలిసి మెలిసి ఉంటూ తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని స్థిరపరుచుకున్న గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి తరహాలో ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేస్తున్న వ్యక్తి శ్రీధర్ బాబు ముందు ఇంకా ఉన్నతమైన స్థానాన్ని అవరోధించాలని కోరుకుంటున్నామని అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ , జక్కుల దామోదర్ , బెల్లంకొండ విజేందర్ రెడ్డి , నల్ల సదానందం , రేషవేని కేశవులు , పూజారి సాయిలు ,మెరుగు రాజేష్ , అనుము రాములు , పూజారి రాకేష్, మేకల అజయ్, సాదుల శ్రీనివాస్, తాళ్లపల్లి దేవయ్య, నల్ల వెంకటేష్, ముప్పే దేవేందర్, శంకర్, చిరు కొండ అక్షయ్, హర్ష, బాలసాని కుమార్, బొల్లం రాజు, ఇల్లందుల సురేష్ , బాదే రాయలింగు, బాదే ధోని, బాదే రాజు, దుర్గం రామకృష్ణ, దుర్గం నందు, దుర్గం వాసు, బాదే ఉదయ్, బండారి సునీత, సరిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిసిపి

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను డిసిపి కరుణాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని భరోసా పోలీసులపై నమ్మకం కల్పించాలని, సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఎస్ఐ దీకొండ రమేష్ ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ. షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ ఐ ని అడిగి తెలుసుకోవడం తో పాటు స్టేషన్ వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణ, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతరం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని డిసిపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ , ఎస్ఐ దీకొండ రమేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వం లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు అధికారులు, గుమ్లాపూర్ చిట్యాలపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పట్టణంలో జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లాకు వెళుతున్న కవిత పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ఆగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. కవితకు స్వాగతం పలికిన వారిలో తాజా మాజీ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి, స్వరూప, గంగుల లక్ష్మి, హరికారావు, అందె సదానందం, బొగ్గుల సాయి, సకినాల ప్రతాప్, హరీష్ గౌడ్, నూనె శరత్, పీచర శ్రీనివాస్, గంగరాజు, దొమ్మేటి వాసు, నట్టు శీను తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారాలు జరుగుతున్న సమయంలో ఆమెను స్వాగతించేందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దూరంగా ఉన్నట్లు కనిపించింది.

# రాష్ట్రపతి అవార్డు గుండేటి యోగేశ్వర్ కు సన్మానం

**సూర్య కరీంనగర్**

రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త, అంతర్జాతీయ జీవవైద్య సదస్సు అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(నీరు చెట్టు నేల) వాల్టా ఆక్ట్ అథారిటీ రాష్ట్ర సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గద్దె రవికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్, బూట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండేటి యోగేశ్వర్రవి,రచయిత, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రకృతి ప్రేమికుడు రచయిత కవిగా అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రతిభను భారత ప్రభుత్వం గుర్తించి అప్పటి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ గోవింద్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ను తాము కలవడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు సత్కారం చేయడం మర్చిపోలేని అనుభూతి కలిగించిందని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

# స్ఫూర్తి పొందుదాం... ఆదర్శంగా నిలుద్దాం

## - టివి హాస్య నటుడు ఆర్ఎస్ నంద

**సూర్య, హుజురాబాద్**

ఒక మంచి పనిని, మాటను, కార్యక్రమాన్ని చూసి స్ఫూర్తి పొందుదాం......ఆ స్ఫూర్తితో పది మందికి మేలు చేసి ఆదర్శంగా నిలుద్దామని ప్రముఖ టివి హాస్య నటుడు ఆర్ఎస్ నంద అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు బాల బాలికలకు జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆర్ఎస్ నంద మాట్లాడుతూ ఒక విజయం పొందడానికి మొదటి అడుగు ఒక్కటే అవసరమని, అడుగు వేసే ముందు అన్ని ఆలోచించాలని, అడుగు వేసిన తర్వాత వెనుకడుగు వేయకుండా ముందుకు సాగితే విజయం ఉడవచ్చని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వేసవి క్రీడా శిబిరం సక్సెస్ కావడానికి కమిషనర్ సమ్మయ్య తో పాటు ఎంతో మంది కృషి చేశారని, ఇది మిగతా వారికి ఆదర్శమని అన్నారు. మానవ జీవితంలో మనిషి ఆలోచనతో ముందుకు సాగుతూ సంతోషంగా గడపాలని అన్నారు. శిక్షణ శిబిరం వల్ల ఎంతో మంది బాలబాలికలు శిక్షణ పొందాలని, వీరు భవిష్యత్తులో మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఒక కార్యక్రమం చేపట్టాలంటే ఎంతో మంది సహకారం అవసరమని, ఒక మంచి ఆలోచన చేస్తే ఆలోచనకు కార్య రూపం ఇచ్చే వ్యక్తి గొప్పవాడని అన్నారు. మనిషి జీవితం ఎక్కువకాలం మనుగడ సాగించాలంటే మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహం కూడా అవసరం అన్నారు. ఈరోజుల్లో చాలా మంది సెల్ ఫోన్, టివి ల వల్ల ఆరోగ్యానికి దూరమవుతున్నారని అన్నారు. టివి లు, సెల్ ఫోన్లు పిల్లలతో పాటు ప్రతి ఒక్కరిని ప్రభావితం చేసి చెడు ఫలితాలనే ఎక్కువగా ఇస్తున్నాయని అన్నారు. వీటి వల్ల నేటి మనిషి మాటలు వచ్చిన మూగవాడిగా తయారయ్యారని అన్నారు. ఒక ఇంట్లో ఉండే భార్యాభర్తలు కూడా మనసు విప్పి మాట్లాడుకోలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. సమస్యలు అందరికి ఉంటాయని, దాని పరిష్కారం కోసం ఆలోచించాలి తప్ప సమస్యను పెద్దది చేసుకోవద్దని అన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరం వల్ల ఎంతో మంది పిల్లలు నేర్చుకోవడం సంతోషకరమని, ఈ శిక్షణ శిబిరం వారిలో ఐక్యమత్యాన్ని, క్రమశిక్షణను, స్నేహపూరిత వాతావరణాన్ని పెంచుతుందని అన్నారు. హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం వల్ల ఇతర ప్రాంతాల్లో కూడా శిబిరాలు ఏర్పాటు కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు శిక్షణ శిబిరాలతో స్ఫూర్తి పొంది గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ వేసవిలో బాలబాలికలకు ఇతర వ్యాపకాలను దూరం చేయడానికి, మంచి లక్షణాలను పెంపొందించడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి ఈ శిక్షణ శిబిరం విజయవంతం కావడానికి సహకరించాలని అన్నారు. రేపటి పౌరులను ఒక దారిలో పెట్టడానికి హుజురాబాద్ ప్రముఖులతో పాటు మున్సిపల్ ఉద్యోగులు నాకు సహకరించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ శిక్షణ శిబిరాన్ని తమదిగా భావించి సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మొదట సంశయించినప్పటికి తర్వాత అందరి సహకారం ఈ విజయం సాధ్యమైంది అన్నారు. నెల రోజుల పాటు పిల్లలకు అల్పాహారం అందించిన, ఇతర సౌకర్యాలు కల్పించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ముక్కెర రాజు, కబడ్డీ అసోసియేషన్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, తహశీల్దార్ విజయలక్ష్మి, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి, హరిప్రసాద్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, న్యాయవాది రమేష్, ప్రధాన కార్యదర్శి మతిన్, కరాటే మాస్టర్ బాబూరావు, డాన్స్ మాస్టర్ రాజేష్, శ్యాంసుందర్, విక్రమ్, ప్రతాప రాజు, రమేష్, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, క్యాస నివేదిత, శ్యామ్, విక్రం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు ఆర్ఎస్ నందతో అల్పాహారం అందజేశారు.






# జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

## - టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు - జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు

## - రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**సూర్య, జగిత్యాల:**

మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు. శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని, ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్,జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు, మాణిక్యం గంగాధర్, మోహన్ రావు, సత్యనారాయణ, రామకృష్ణ, రమేష్, వేణు, నరేందర్ రావు, రవి, శ్రీనివాస్, అజయ్, రమేష్, రాజేందర్, సంతోష్, పాల్గొన్నారు.



## సిరిసిల్లలో ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని తారకరామ మల్టీ స్పెషాలిటీ ఫెర్టి9 కరీంనగర్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో దాదాపు 200 మంది పైగా సంతాన%శి%లేని దంపతులు ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంతానం లేని దంపతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని,స్కానింగ్ అవసరమైన వారికి ఫెర్టి9 కరీంనగర్ బ్రాంచ్ లో ఉచితంగా పరీక్షలు చేయబడుతాయని తెలిపారు. ఈ శిబిరంలో ఐదుగురు డాక్టర్ల బృందం,తారక రామ హాస్పిటల్ యాజమాన్యం దొంతుల రమేష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం తో ముగియగా ఆఖరి పోరులో కొడిమ్యాల జియో టీమ్, పూడూర్ టీమ్ తలపడగ కొడిమ్యాల జియో టీమ్ విజయంసాధించింది అనంతరం ఇరు జట్లకు మొదటి బహుమతి మరియు ద్వితీయ బహుమతులు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని చిన్ననాటి నుండి ఆటల పట్ల చురుకుగా ఉన్నట్లయితే విజేతగా నిలవడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. కార్యక్రమం లో ప్యాక్స్ ఛైర్మన్ రాజనర్సింగరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం శంకర్, బోయిని మల్లేశం, సీనియర్ క్రీడాకారులు నరేష్, ధర్మ, రాకేష్, వినోద్, క్రీడాకారులు పాల్గొన్నారు

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు



**సూర్య, కోనరావుపేట**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కోనరావుపేట మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సహకాలను శుక్రవారం అందజేశారు. మల్కాపేట గ్రామానికి చెందిన జవ్వాజి అచ్యుత్ గౌడ్, సుద్దాల కు చెందిన పల్లి రిత్విక్ గౌడ్ లు 2016,,నిజామాబాద్ కు చెందిన శ్రీ కారుణ్య కు 1516 నగదు ప్రోత్సహకాలను మండల గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు తీగల రవీందర్ గౌడ్, వెంగలి వెంకన్న గౌడ్, నందగిరి తిరుపతి గౌడ్, ముష్ఠం అంజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తీగల జయశ్రీ గౌడ్, దుర్గం దిలీప్ గౌడ్, తాళ్లపల్లి రాజయ్య గౌడ్, జవ్వాజి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల నిర్మాణంలో జాప్యం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను కూడా ప్రజా ప్రభుత్వంలో చెల్లించామని అన్నారు.వెంటనే పనులలో వేగం పెంచాలని సూచించారు. రాబోవు రోజుల్లో చొప్పదండి మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో ముందు వరసలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# భూభారతి పైలెట్ ప్రాజెక్టులపై భూ పరిపాలన శాఖ కమిషనర్ ఆరా

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనుభవాలను జిల్లాలోని మిగతా మండలాల్లోని రెవిన్యూ సిబ్బందికి వివరించడానికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర భూ పరిపాలన కమీషనర్ నవీన్ మిట్టల్ పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూ భారతి కార్యక్రమం పై నాలుగు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత జిల్లాలోని లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పై కమీషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో 4225 దరఖాస్తులు రావడం జరిగాయని, వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ వివరించారు. ఆమోదం తెలిపిన వాటిలో విజయగాథలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్ పాల్గొన్నారు.



# రైతుల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**సూర్య- బాన్సువాడ రూరల్**



రైతులను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచి క్యాబినెట్ ఆమోదం పొందడంతో, ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోనాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిదురు సాయిలు, బిజెపి రూరల్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, బీర్కూరు మండల ప్రధాన కార్యదర్శి యోగి, కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, చీకట్ల రాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కొండని గంగారం, రామకృష్ణ, దత్తు, సాయి, అంజయ్య, అనిల్ పాల్గొన్నారు.

# మాజీ డైరెక్టర్ గుల విట్టల్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గూల విఠల్ చిన్న కుమారుడు గోవర్ధన్ అమెరికాలో ఎం.ఎస్ పూర్తి చేసుకొని ఇటీవలే ఉద్యోగంలో చేరారు. కొడుకుకు ఉద్యోగం వచ్చిందని సంతోషించేలోపే రెండు రోజుల క్రితం గుండె పోటుతో చనిపోయాడనే సమాచారంతో తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చింది, సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం తిమ్మారెడ్డికి చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కోడుకు మృతితో శోక సంద్రంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించి అండగా తానున్నానని బరోసా ఇచ్చారు. అమెరికా నుండి మృత దేహాన్ని స్వదేశానికి తొందరగా రప్పించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ ల ఆధ్వ ర్యంలో భూమి పూజ చేసి, కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభి ంచారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజాపండరి,,పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డి.రాజారాం ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొజ్జ అంజయ్య,, పాల్య రాములు, నిసార్ ఫాతిమా గౌస్, కొత్త కాపు పుష్పల మోహన్ రెడ్డి, పొట్టోల్ల పోచయ్య, ,గృహ నిర్మాణ శాఖ ఏఈ గంగ ప్రసాద్, ఐకెపి సిసి ప్రమోద్ రెడ్డి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రాజంపేట గ్రామానికి చెందిన పాలేమణెమ్మకు ?16,000, కారేపెంటావ్వాకు ?22,000 చెక్కులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదవరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జుకంటి సుధాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కృష్ణరావు, టౌన్ అధ్యక్షుడు బెస్ట్ చెంద్రమ్, మాజీ వార్డ్ సభ్యుడు ఇమ్రాన్ అలీ, NSUI మండల అధ్యక్షుడు జమీల్, మైనారిటీ నాయకుడు రహ్మాత్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య రెంజల్**



రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి వినయ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామాల్లో ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు ఏ మేరకు చేపడుతున్నారో పరిశీలించారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి చుట్టు పక్కల ఎటువంటి అపశుభ్రతను మరియు నీటిని నిల్వ ఉంచరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కలిపే రవీందర్, ఆరోగ్య కార్యకర్త విజయ, వసంత, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్గా వైద్య కిషన్ రావుకు నియామకం పత్రం అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ ఏర్పాటు నియామక పత్రాలు అందజేసిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్అలీ. ఈ సందర్భ ంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేవుని ముందు అందరూ సమానులే అని, పట్టణంలోని పంచముఖి హనుమాన్ మందిరం చాలా ప్రాముఖ్యత కలిగినదని అన్నారు.ఈ ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల నియామక పత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ గా వైద్య కిషన్ రావు. డైరెక్టర్లుగా భీమ్ రాజ్. దాసోజు శ్రీనివాస్. గంగమని. శంకరయ్యలను నియమించడం జరిగిందన్నారు.కమిటీలు ఎన్నికైన వారు నిస్వార్ధంగా ఆలయ అభివృద్ధికి పాటుపడాలన్న రూ కాంగ్రెస్ హయాంలో దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ బాగా జరిగిందని చెప్పారు. మన పాపాలు పోగొట్టి, పుణ్యాలు కలిగించే వాడే దేవుడు, అందుకే దేవుడు అందరివాడు అన్నారు. దైవ సన్నిధి ఆనందాన్ని పెంచుతుందని, అందరికి పంచుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు పట్టణాధ్యక్షులు పండ్ల రాజు కామారెడ్డి మండలాధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గంగాధర్ అరే నీ సందీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు

**సూర్య మేడిపల్లి**




మండలంలోని కొండాపూర్ రంగా పూర్ రెండు గ్రామాలలో శుక్రవారం రోజు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో భాగంగా రెండు గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి వీధి వీధిలో తిరిగి డ్రైనేజీల శుభ్రతను తనిఖీ నిర్వహించి బ్లీచింగ్ చేశారు. ఇండ్లలోని కుళాయిలలో నిలువ ఉన్న నీటిని తొలగించి దోమలు రాకుండా శుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ డి ఇషాక్ వివో లు సత్యం రావు, త్రివేణి, ఆశాలు వాణి, భాగ్య, వసంత, జయశీల, అంగన్వాడి టీచర్లు రేఖ, భాగ్య, సుశీల, కారో బార్లు సౌందర్య, ప్రసాదు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో 40వేల మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసించారు

## -జిఎం జి.దేవేందర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి పాఠశాలలో ఇప్పటి వరకు 40 వేల మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసించారని మందమర్రి జిఎం జి.దేవేందర్ అన్నారు. సింగరేణి హైస్కూల్ మందమర్రి పాఠశాల జూన్-2025 నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ 1975వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మందమర్రి, ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో అనేక హెూదాల్లో స్థిరపడ్డారని అన్నారు. సింగరేణి సంస్థలో అనేక మంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని, ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సింగరేణి హైస్కూల్ కరస్పాండెంట్ శ్యాంసుందర్, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# రైతు బజార్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప

**సూర్య సిరిసిల్ల టౌన్**



జూన్ 15 నుండి సిరిసిల్ల రైతు బజార్ లో కూరగాయలు, చేపలు,మాంసం,కోళ్లు అమ్మకాలు జరుగుతాయని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి తెలిపారు. నిరుపయోగంగా ఉన్న సిరిసిల్ల రైతు బజార్ ను వాడకంలోకి తీసుకురావడం కోసం సిరిసిల్ల రైతు బజార్లో చేపలు,పండ్ల విక్రయదారులతో సమావేశం నిర్వహించారు.కోట్ల రూపాయలతో నిర్మించిన రైతు బజార్ నిరుపయోగంగా ఉన్నదని మీరంతా దీనిని సద్వినియోగం చేసుకొని అమ్మకాలు జరపాలని కోరారు.మీకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజలు ఈనెల 15 నుండి సిరిసిల్ల రైతు బజార్లో అన్ని రకాల విక్రయాలు జరుగుతాయని ప్రతి ఒక్కరు రైతు బజార్ కు వచ్చి కొనుగోలు చేయాల న్నారు.సిరిసిల్ల పట్టణంలో పలుచోట్ల రోడ్ల ప్రక్కన, డ్రైనేజీ పక్కన చేపల విక్రయాలు జరుపకుండా చూస్తామని అన్నారు.ప్రతి ఒక్కరు రైతు బజార్ లో చేపలు, కూరగాయలు,మాంసం,కోళ్లు,పండ్లు అమ్మకాలు జరపాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ అఫ్జల్ బేగం,జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ సౌజన్య,రాజు,సొసైటీ అధ్యక్షులు వంగల రాజనర్సు,ఉపాధ్యక్షుడు కూర కిషన్,ప్రధాన కార్యదర్శి గడప రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆడెపు జగన్,నక్క నరసయ్య,దుబాల వెంకటేశం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.